

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 27 | జూన్ | 2025 | పేజీలు : 20




## అడవిలో... గుట్టలపైకి

# ట్రెంచ్ పరుగులు

పోడు పేరుతో ...

రిజర్వ్ ఫారెస్ట్ లో సాగు..

మౌనంగా ఫారెస్ట్ అధికారులు...?

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 26...**

రిజర్వ్ ఫారెస్ట్ పోడు సాగుతో రోజు రోజుకు రిజర్వ్ ఫారెస్ట్ తరిగిపోతోంది. దీంతో పర్యావరణానికి పెను ముప్పుగా వాటిల్లుతుందని పలు వురు పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు.ఒకప్పుడు బయ్యారం చుట్టుపక్కల దట్టమైన అడవి ప్రాంతం గుట్టలతో నిండి ఉండేది.దీనితో వర్షాలు ఈ ప్రాంతంలో సమృద్ధిగా వచ్చి పంటలు బాగా పండేవి.2005 సంవత్సరంలో మిగతా 2లో..

## మాదకద్రవ్యాలు లేని తెలంగాణను

# భావితరాలకు అందిద్దాం




డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

మంత్రి సీతక్క వెల్లడి

**ములుగు, సూర్య ప్రతినిధి జూన్ 25 (మేజర్ న్యూస్)..**

మాదకద్రవ్యాలు లేని తెలంగాణను భావితరాలకు అందించేం దుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా కృషి చేయాలని మంత్రి సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవ గాహన కార్యక్రమంనకు రాష్ట్ర పంచాయతీ మిగతా 2లో..

---

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

# ఏసీబీ తనిఖీలు

డాక్యుమెంట్ రైటర్ల వద్ద

నగదు స్వాధీనం






2లో



## అంగరంగ వైభవంగా ప్రారంభమైన శాకంబరి నవరాత్ర మహోత్సవాలు

1008 కలశాలతో అభిషేకం

కాళీ, కామేశ్వరి క్రమంలోశ్రీ భద్రకాళి అమ్మవారు

హనుమకొండ, జూన్ 26, మేజర్ న్యూస్ సూర్య: చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహాన గరంలో పరమపావ నమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంబరి నవరాత్ర మహోత్సవములు గురువా రం అత్యంత వైభవంగా ప్రారంభమ య్యాయి. ఉదయం 4-30లకు నిత్యాహ్నికం పూర్తయిన పిమ్మట అమ్మ వారికి ఉత్సవానుజ్ఞ ప్రార్థన జరిపి అమ్మవారి నుండి అనుమతి వచ్చిన మేరకు ఉత్సవ కార్యక్రమాలను ప్రారం భించారు. గణపతి పూజ, పుణ్యాహవా చనం, ఉత్సవ పూర్వాంగవిధి అర్చ కులు నిర్వహించారు. ఉదయం 11-00లకు కుడా మిగతా 8లో..

## న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ లో అరుణ్ కుమార్ నలిమెల ఫోటోల ప్రదర్శన

జిల్లా వాసికి దక్కిన అరుదైన గౌరవం




2లో



## మాదకద్రవ్యాలు లేని తెలంగాణ ను

## భావితరాలకు అందిద్దాం




మొదటి పేజీ తరువాయి..

రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని, తంగేడు మైదానం వద్ద ర్యాలీని జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. ర్యాలీ డిఎల్ఆర్ గార్డెన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఎస్పి షబరిష్, ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు ఎస్పి సదానందం, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, సంబంధిత అధికారులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు

### డాక్యుమెంట్ రైటర్ల వద్ద నగదు స్వాధీనం



భీమదేవరపల్లి, జూన్ 26(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరంగల్ ఏసీబీ డిఎస్పి సాంబయ్య ఆధ్వర్యంలో అధికారుల బృందం సోదాలు నిర్వహించింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్లు చలాన్ కన్న ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారనే సమాచారం మేరకు ఏసీబీ డీజీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో నలుగురు డాక్యుమెంట్ రైటర్ల నుంచి రూ.96,870 నగదు, అదేవిధంగా 2023-24 సంవత్సరానికి సంబంధించిన కొన్ని పాత డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు కార్యాలయంలో జరుగుతున్న అవినీతి వ్యవహారాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. డాక్యుమెంట్ రైటర్లు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని, సబ్ రిజిస్టార్ కిషన్ నాయక్ ఆదేశాల మేరకు డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయం లోనికి వస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. డాక్యుమెంట్ రిసీవింగ్ లో రిజిస్ట్రేషన్ చేయించిన వారి పేర్లు నమోదు చేస్తున్నారని ఇది చట్ట విరుద్ధమని ఆయన అన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ఈ తనిఖీల్లో ఏసీబీ సీఐలు ఎస్. రాజు, ఎల్. రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# అడవిలో...గుట్టలపైకి

# ట్రెంచ్ పరుగులు



మొదటి పేజీ తరువాయి..

పోడు పట్టాల చట్టం రావడంతో ఇదే అదునుగా భావించి రిజర్వ్ ఫారెస్ట్ లో కొంతమంది పోడు పేరుతో అటవీ ప్రాంతాన్ని క్లీన్ చేస్తున్నారు.అనంతర పరిణామాలలో సుమారుగా 2016 వరకు 9,000 మందికి పోడు సాగుదారులకు పోడు పట్టాలు గత ప్రభుత్వాలు మంజూరు చేయడం జరిగింది. నేటికీ పోడు పేరుతో గుట్టలపై ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ లో డోజర్ బండ్లతో అడవిని శుభ్రం చేసి సాగుకు ఆమోదయోగ్యంగా పలువురు మలుచుకుంటున్నారు.పోడు సాగు నియంత్రణకు అటవీ అధికారులు ట్రెంచ్ ఏర్పాటు చేసిన కానీ హద్దులు దాటి అటవీలోనికి ప్రవేశించి పోడు పేరుతో అడవి ప్రాంతాన్ని పలువురు తమ రాజకీయ అండదండలతో సాగు చేస్తున్నారు.పోడు పేరుతో ఏజెన్సీ గ్రామాలలో ఒక్కొక్క కుటుంబానికి 50 నుండి 60 ఎకరాలు ఉన్నదంటే ఒకసారి మనం ఇట్లే అర్థం చేసుకోవచ్చు.సాగు భూములు లేనివారు సాగు చేసుకుంటే తప్పేమి కాదు,కానీ దానికి విరుద్ధంగా అటవీ అధికారుల నిర్లక్ష్యంతో రిజర్వ్ ఫారెస్ట్ రోజురోజుకు తరిగిపోతుంది.అదేవిధంగా రిజర్వ్ ఫారెస్ట్ లో ట్రెంచ్ లు గుట్టల పైకి పరుగులు పెడుతూ ఉన్నాయి. ఒకసారి ఫారెస్ట్ అధికారులు రిజర్వ్ ఫారెస్ట్ హద్దుగా ట్రెంచ్ నిర్మాణం చేసినా, ట్రెంచ్ హద్దులు దాటి పోడు సాగు చేస్తున్నారు.అడవి పోడుగా మార్చే వారిని అడ్డుకోవలసిన ఫారెస్ట్ అధికారులు మీనామేషాలు లెక్కించడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు



ప్రశ్నిస్తున్నారు. మండలంలో ఈ తంతు కాచనపల్లి బండ్లకుంట ,గౌరారం, మోట్ల తిమ్మాపురం, కొత్తపేట, ధర్మాపురం, వినోభనగరం, బయ్యారం, కంబాలపల్లి, మిర్యాలపెంట సాంభతండ,నారాయణ పురం, తీత్రి తండ, మొట్ల తండ తదితర రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దు ప్రాంతాలలో ట్రెంజ్ హద్దులను దాటి పోడు సాగు ఏదేచ్ఛగా కొనసాగుతుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి పోడు నియంత్రణ చేయకుంటే,రాబోయే రోజుల్లో చూడటానికి కూడా ఫారెస్ట్ మిగలదేమో అని సందేహాలు నెలకొన్నాయి.ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి గుట్టల మీద అడవులను నరికి పోడు చెయ్యకుండా అడ్డుకొని అడవి రక్షించాలని పలువురు కోరుకుంటున్నారు.

## న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ లో అరుణ్ కుమార్ నలిమెల ఫోటోల ప్రదర్శన

### జిల్లా వాసికి దక్కిన అరుదైన గౌరవం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 26 మేజర్ న్యూస్: ప్రపంచవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకమైన డిజిటల్ డిస్ప్లే అయిన న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ బిల్బోర్డ్లపై భూపాలపల్లి పట్టణానికి చెందిన ప్రసిద్ధ ఫోటోగ్రాఫర్ అరుణ్ కుమార్ నలిమెల తీసిన మూడు ఫోటోగ్రాఫ్స్ ప్రదర్శించబడ్డాయి. ఈ ప్రదర్శన జూన్ 24, 25, 26 తేదీలలో ఎన్ ఎఫ్ టి ఎన్ వై సి 2025 కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నారు. ఈ ఫోటో లుజూన్ 24, రాత్రి 9 నుండి 9:30 వరకు టైమ్స్ స్క్వేర్ బిల్బోర్డ్ పై ప్రదర్శించబడతాయి ఈ ఫోటో, మిస్ ఇండియా 2023 విజేత, మిస్ వరల్ 2025 లో భారత దేశం తరపున ప్రాతినిధ్యం వహించిన నందిని గుప్తా కాకతీయుల గొప్ప శిల్పకళకు ప్రతిరూపమైన యునెస్కో వరల్





హెరిటేజ్ సైట్ రామప్ప దేవాలయ సందర్శన సమయంలో తీసింది. బతుకమ్మ జూన్ 25 , 26 తేదీలలో లో ప్రదర్శించబడింది. మహిళలు సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ తయారు చేస్తున్న చిత్రమిది. సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను, కాకతీయ శిల్ప కళా వైభవానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచినా రామప్ప ఆలయాన్ని నా ఫోటోగ్రఫీ ద్వారా ప్రపంచ ప్రసిద్ధ వేదికపై ప్రచారం చేయడం ఆనందంగా ఉందని ఈ అంతర్జాతీయ గుర్తింపుతో నాకు లభించిన గౌరవం, నా కెమెరా ద్వారా మన కళలు, సంప్రదాయాలు ప్రపంచానికి పరిచయం చేయాల్సిన బాధ్యతను మరింతగా పెంచిందని అరుణ్ కుమార్ నలిమెల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ నుపలువురు అభినందించారు.



## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం అందించాలి

**- వర్ధన్నపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్**

**- ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ట్యాంక్ బహూకరణ**

వర్ధన్నపేట జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చెందాలంటే గ్రామస్తుల కృషి సహకారం ఎంతో అవసరమని వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్ కుమార్ అన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు 1000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఫోర్ లేయర్స్ సింటెక్స్ వాటర్ ట్యాంక్ ను వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని కృష్ణ జ్యువెలర్స్ యజమాని ప్రకాష్ బహూకరించారు. వాటర్ ట్యాంక్ బహుకరించిన ప్రకాశం ను ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల అవసరతను దృష్టిలో పెట్టుకొని పాఠశాలకు తన వంతుగా సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ బడులను అభివృద్ధి చేసుకునేందుకు గ్రామస్తులు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ బడి అభివృద్ధికి గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, ఎన్నారైలు, పూర్వ విద్యార్థులు సహకారం ఎంతో అవసరం అన్నారు. మనబడినీ మనం బాగు చేసుకుని ఎంతో మంది పేద విద్యార్థులకు కార్పొరేట్ కు దీటుగా ఉచితంగా ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను బోధిస్తున్నామని ఎంతమంది విద్యార్థులు స్కూల్లో చేరిన ఉత్తమ విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులము సిద్ధంగా ఉన్నామని విద్యార్థుల మౌలిక వసతుల కల్పనకు గ్రామస్తులు ముందుకు వచ్చి తమ వంతుగా సహకారం అందించాలని కోరారు . వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలను ఉన్నత స్థానంలో ఉంచే విధంగా కృషి చేయాలని, గ్రామస్తుల సహకారం ఉంటేనే ప్రభుత్వ పడి బాగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ కుమారస్వామి, మనుజందర్ రెడ్డి, అశోక్, బరిగల దేవయ్య, కళ్యాణి, రోహిణి , ఫిజికల్ డైరెక్టర్ కుమారస్వామి,పాల్గొన్నారు.

# బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**పంచతంత్ర థీమ్ తో పార్క్**

**జనగామ పట్టణానికి బతుకమ్మ కుంట స్పెషల్ అట్రాక్షన్**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ అర్బన్, జూన్ 26, మేజర్ న్యూస్ సూర్య: జనగామ పట్టణం కి బతుకమ్మ కుంట స్పెషల్ అట్రాక్షన్ గా కనపడేలా అభివృద్ధి పనులు జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు . గురువారం పట్టణంలో గల బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ౝ సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూ. కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ మేరకు బతుకమ్మ కుంట ను పంచతంత్ర థీమ్ తో అభివృద్ధి చేయాలనీ, సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, గజిబోలు, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులను వేగవంతం చేసి,నెల రోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు చెరువు పూడికతీత పనులు, వాకింగ్ ఏరియా , లైటింగ్, ఫెన్సింగ్,ఒక వాటర్ ట్యాంక్ పనులు అయిపోయాయని మిగతా పనులు కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు .



అకాల వర్షాల వల్ల చెరువు పూడికతీత పనులు ఆలస్యం కావడం వల్ల సివిల్ వరక్స్ చేసేందుకు వీలు కాలేదని, ఇప్పుడు వర్షాలు తగ్గడంతో పూడికతీత పనులు పూర్తయ్యాయని దీంతో సివిల్ వరక్స్ వేగవంతం కావాలన్నారు . త్వరగా అభివృద్ధి పనులను పూర్తి చేసి పట్టణ వాసులకు బతుకమ్మ కుంట ని వాడుకలోకి తీసుక రావాలన్నారు. కార్యక్రమం లో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,డి ఈ రాజ్ కుమార్, ఏఈ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.





# మాదక ద్రవ్య నియంత్రణకు యువత కృషి చేయాలి

## తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్

తొర్రూర్ జూన్ 26 మేజర్ న్యూస్ (సూర్య) : మాదక ద్రవ్యల నియంత్రణకు యువత కృషి చేయాలని తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ అన్నారు. గురువారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్ ఎస్ఐ ఉపేందర్, అధ్యక్షతన, అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఎస్పి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. మాదక ద్రవ్య నిర్మూలన ర్యాలీ,స్థానిక గెస్ట్ హౌస్ నుండి కూరగాయల మార్కెట్, మీదుగా తొర్రూరు బస్టాండ్ చౌరస్తాలో, విద్యార్థులతో మానవ హారాన్ని ఏర్పాటు చేసి, మాదక ద్రవ్య నిర్మూలన, పై ప్రతిజ్ఞ చేయిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ,



నేటి యువత మాదక ద్రవ్య, వ్యసనాలకు లోనై, మానవతా విలువలను తుంగలో తొక్కుతూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. దీని మూలంగా, వారి బంగారు భవిష్యత్తును, తల్లిదండ్రుల యొక్క ఆకాంక్షలను, మరిచి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, పాల్పడుతూ, మానవత విలువలను, మంటగలిపి వాయు వరుస తేడా లేకుండా, అనేక నేరాలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టి సమాజంలో నేరస్తులుగా, మిగిలి ఉరి కంభం



ఎక్కుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున యువతి యువకులు నవ సమాజ నిర్మాతలు కావున ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి, చెడు వ్యసనాలకు తావు ఇవ్వకుండా మంచి మార్గంలో నడిచి,భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు ఇటు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాలని, వారి ఆకాంక్షలను నెరవేర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన కోరారు. ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు పిల్లల యొక్క, ప్రవర్తనపై ఒకన్నేసి ఉంచాలని దాంతోపాటు విద్యాలయాలలో కూడా ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రవర్తన విధివిధానాల పట్ల, భవిష్యత్తు ప్రణాళికలను సమాజ నిర్మాణానికి మన యొక్క పాత్ర ఏంటో పిల్లలకు అవగాహన కల్పిస్తూ, సమాజం పట్ల



గౌరవ మర్యాదలను పెంపొందించడానికి ఉపాధ్యాయులు దోహదపడాలన్నారు. పాఠశాలల్లో విద్యతోపాటు విలువలతో కూడిన, సంస్కారవంతమైన విద్యార్థులకు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, రాంజీ నాయక్, పెద్దవంగర ఎస్సై, కాంతి కిరణ్, నరసింహుల పేట ఎస్సై, సురేష్, పోలీస్ సిబ్బంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులు యువకులు,తదితరులు పాల్గొన్నారు.





## ఈవీఎంల భద్రతకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జిల్లాలోని ఈవీఎం, వివి ప్యాట్ గోదాము పరిశీలన**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 26 మేజర్ న్యూస్:ఈవీఎంల భద్రతకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లాలోని ఈవీఎం, వివి ప్యాట్ గోదామును జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం పరిశీలించారు.భద్రతా ఏర్పాట్లు, గోదాం నిర్వహణ, సీసీ కెమెరాల పనితీరు, రౌండ్ ది క్లాక్ మానిటరింగ్ తదితర అంశాలను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం గోదాములో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని, అన్ని చర్యలు సక్రమంగా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈవీఎంల భద్రత విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పటిష్ట పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారుఅనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారుఈ తనిఖీలో ఎన్నికల విభాగం డిటి అబ్బాస్, ఐటి పర్సన్ నవీన్ రాజకీయ పార్టీల ప్రతినిధులు బీజేపీ నుండి మునీందర్, సీపీఎం నుండి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**గీసుగొండ సీఐ - ఏ.మహేందర్**




గీసుగొండ జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని గీసుగొండ సీఐ ఏ.మహేంధర్ అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకంతో మానసిక,శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని కూడా జరిగే అవకాశముందన్నారు.మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని సీఐ పేర్కొన్నారు.అనంతరం యాంటీ నార్కోటిక్ ప్రోగ్రాం ఆఫీసర్ గొల్లపూడి శశిదర్,ఎండి.ఇస్రాత్,విద్యార్థిని విద్యార్థులతో అధ్యాపక,అధ్యాపకేతర బృందంతో ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ చందా రమణాకర్,అధ్యాపక బృందం ,మహేందర్ ,ప్రసాద్,శ్రీనివాస్, వెంకటనారాయణ,జ్యోతి,చందన, రమేష్, సురేందర్, రామకృష్ణ, అధ్యాపకేతర బృందం సీనియర్ అసిస్టెంట్ శివప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ ఛాయాదేవి,ఆఫీస్ సబ్ ఆర్డినేట్ గీత పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నియంత్రణలో

# తల్లిదండ్రుల పాత్ర కీలకం

**డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**డ్రగ్స్ భూతాన్ని సమాజం నుండి తరిమేయాలి**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు**

**జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ**

**కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ఎస్పీ కిరణ్ ఖరె వివిధ శాఖల అధికారుల**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 26 మేజర్ న్యూస్:మత్తు పదార్థాల నియంత్రణలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనిజిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు అన్నారు. గురువారం అంతర్జాతీయ మత్తు పదార్థాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకునిజిల్లా కేంద్రంలో ని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన అంతర్జాతీయ మత్తు పదార్థాల నివారణ అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే తదితరులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజల జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ భూతాన్ని సమాజం నుండి తరిమేయాలని పిలుపునిచ్చారు. తల్లి దండ్రులు పిల్లల అలవాట్లును నిశితంగా గమనించాలని, డ్రగ్స్ కు అలవాటుపడ్డ వారిలో వచ్చే మార్పులను గుర్తించడం సులువైందని అన్నారు.ఇంటి నుండే మార్పు మొదలవ్వాలని తెలిపారు. డ్రగ్స్ భూతాన్ని తరిమేయడంలో సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను కానీ పోలీసు శాఖను సంప్రదించాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ డ్రగ్స్ ను తరిమేయడంలో ప్రతి ఒక్కరి బాగస్వామ్యం అవసరమని అన్నారు. మత్తుపదార్థాల నిర్మూలన కోసం కఠిన నిర్ణయాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లాలో ఈ నెల 20వ తేదీ నుండి 26 వరకు నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించినట్లు తెలిపారు.అధికారులు, ప్రజలు సమన్వయంతో మన జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను గుర్తించి, వాటి రవాణా, విక్రయాలు, వినియోగం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ యువత పెడదోవ పట్టకుండా భావి పౌరుల భవిష్యత్తును కాపాడాలని సూచించారు. విద్యా సంస్థల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేసి అవి క్రియాశీలకంగా పని చేసేలా చూడాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు సమీపంలోని పోలీస్ స్టేషన్ లో వివరాలు ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల వద్ద ఉండే దుకాణాలపై పటిష్ట నిఘా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వాడకంపై ప్రతిజ్ఞ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి , న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడీషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, అడీషనల్ కలెక్టర్ లు పి. అశోక్ కుమార్, విజయలక్ష్మి , సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి,అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, భూపాలపల్లి డిఎస్పిలు అవిరినేని సంపత్ రావు, సూర్య నారాయణ గౌడ్ సంక్షేమ అధికారి మల్లీశ్వరి , ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ , విద్యా శాఖ అధికారి రాజేందర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, న్యాయవాదులు, సూర్యనారాయణ, విద్యార్థులు, పోలీసు అధికారులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల్లో విద్యార్థుల నమోదు పై సమీక్షా సమావేశం**



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 26, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల్లో విద్యార్థుల నమోదు పై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ గురుకులాల అధికారులు, ఎంఈవోలతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో గత, ప్రస్తుత విద్యా సంవత్స రంలో ఎంతమంది విద్యార్థుల నమోదు జరిగిందనే వివరాలను జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గురిం చిన సమాచారాన్ని జిల్లా విద్యా శాఖాధికారి వాసంతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల చేరికల గురించి ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి చంద్రమౌళి జిల్లా కలెక్టర్ కు వివరించారు. అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ఎంత శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి తరగతిలో చేరారు, ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎంతమంది ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, గురుకులాలకు వెళ్లారనే వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల నమోదు ఇంకా పెరగాలన్నారు. మూడేళ్లు దాటిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులం దరికీ యూనిఫామ్స్ అందించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ ను మూడు వేలు పెంచాలన్నారు. తక్కువ ఎన్ రోల్మెంట్ ఉన్న మండలాల్లో విద్యార్థులు ఎక్కువ నమోదు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, సీఎంఓ సుదర్శన్ రెడ్డి,ఏఎస్సీ రఘు చంద్ర రావు, వివిధ మండ లాల ఎంఈఓ లు, సంక్షేమ అధికారులు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలను అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండ పోచమ్మ కుంటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 26, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ పోచమ్మ కుంటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపి విభాగం, వ్యాక్సిన్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, ల్యాబ్ ని కలెక్టర్ పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎంత మంది ఓపి సేవలకు వస్తుంటారని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో పరీక్షలు నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఫార్మసీలో ఉన్న మందులను పరిశీలించి, ఇండెంట్ నమోదును ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చిన పేషంట్స్ తో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్స్ కు మెరుగైన వైద్య సేవలను అందించాలని, వారు చెప్పే ఆరోగ్య సమస్యలను ఓపిగ్గా విని అందుకు తగిన విధంగా వైద్య సేవలను అందించాలన్నారు.



ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీప్తి, డెమో అధికారి అశోక్ రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.





# డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 26, మేజర్ న్యూస్ సూర్య: డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జనగామ చౌరస్తా లో ఏర్పాటు చేసిన ర్యాలీని డిసిపి రాజమహేంద్ర నాయక్ ఏ.ఎస్.పి. పండరి నితిన్ చేతన్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొనగా బస్టాండ్ చౌరస్తా లో మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీ నెహ్రూ చౌక్ మీదుగా కామాక్షి ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని డ్రగ్స్ ఫ్రీ సమాజం కోసం జాగృతి పోస్టర్ ని ఆవిష్కరించారు. విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ పై మత్తు పదార్థాల పట్ల విరక్తిని కలిగించేలా వీడియోలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ వ్యతిరేక సంతకాల ప్రచారం, డ్రగ్స్ కు నో జీవితానికి ఎస్ అనే నినాదం ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకింది.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూయువత డ్రగ్ రహిత సమాజం కొరకు ఉద్యమంలా పోరాడాలని, ప్రతి విద్యార్థి యుద్ధ సైనికుడుగా సమరం సాగించాలని పిలుపునిచ్చారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమాచారం అందించుటలో ప్రతి ఒక్కరు సహకారం అవసరమన్నారు. డ్రగ్స్ వినియోగిస్తున్న వారి వివరాలను తెల్ల కాగితంపై రాసి పోస్ట్ బాక్స్ లో వేయాలన్నారు. అలాగే ఆచూకీ తెలిపిన వారికి బహుమతులు కూడా ఇస్తామన్నారు. డ్రగ్ అలవాటుగా మారితే సమాజం భ్రష్టు పట్టిపోతుందని, యువత పెడ ద్రోవన పడుతుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు.అందుచేత డ్రగ్స్ వినియోగ ప్రాంతాలైన బస్టాండ్ ,రైల్వే స్టేషన్స్ వంటి ప్రాంతాల్లో యువత నిఘా పెంచి అరికట్టేందుకు సహకరించాలన్నారు. అదేవిధంగా ట్రాఫికింగ్ దినోత్సవాన్ని కూడా జరుపుకుంటున్నామని పిల్లలు, మహిళలు అక్రమ రవాణా కాకుండా



అనుమానితుల వివరాలు తెలియజేస్తూ నిరంతరం అప్రమత్తతో ఉండాలన్నారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణలో పోలీసు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు, పాఠశాల స్థాయి నుంచే డ్రగ్స్ పై అవగాహన పొందాలని తద్వారా డ్రగ్ రహిత సమాజాన్ని చూడగలుగుతామన్నారు. విద్యార్థుల అవగాహన కొరకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించినట్లు తెలిపారు.కేజీబీవీ విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం కొరకు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తదనంతరం గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. మత్తు పదార్థాలను దరిచేరనీయమని, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ అధికారిని ఫ్లోరెన్స్, జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జునరావు, పోలీస్ శాఖ అధికారులు, సైకాలజిస్టులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







### భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసి

# రైతులకు పరిహారం అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 26, మేజర్ న్యూస్ సూర్య: జాతీయ రహదారి ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి రైతులకు పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. గురువారంహనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ రహదారులు, గౌరవెల్లి ప్రాజెక్ట్ పరిధిలో చేపట్టిన భూ సేకరణ, సంబంధిత రైతులకు పరిహారం చెల్లింపులు, వాటి పురోగతి పై జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ రహదారి నిర్మాణం కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ, ఇప్పటివరకు ఎంత పరిహారం పెండింగ్ లో ఉంది, ఇప్పటి వరకూ ఎంతమంది రైతులకు పరిహారం అందించారు, భూ సేకరణ, పరిహారం చెల్లింపుల పురోగతి గురించి జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారి, ప్రాజెక్టులకు భూ సేకరణ ప్రక్రియ పూర్తిచేయాలని, రైతులకు పరిహారం అందించాలన్నారు.

**భూభారతి దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష...**

జిల్లాలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు, ఆన్లైన్ చేసిన దరఖాస్తులు, ఎన్ని నోటీసులు ఇచ్చారనే అంశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షించి వాటి పరిష్కారానికి సంబంధించిన తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవో లు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జాతీయ రహదారుల శాఖ అధికారులు, గౌరవెల్లి ప్రాజెక్ట్ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని తీర్చిదిద్దేందుకు కంకణబద్దులు కావాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా అవగాహన ర్యాలీని కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించిన మేయర్ వరంగల్, జూన్ 26, మేజర్ న్యూస్ సూర్య: మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని తీర్చిదిద్దేందుకు కంకణ బద్దులు కావాలని నగర మేయర్ గుండు సుధారాణి పిలుపునిచ్చారు. మాద కద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్స వం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం వరం గల్ ఎంజీఎం చౌరస్తా నుండి పోచమ్మ మైదాన్ చౌరస్తా వరకు మాదక ద్రవ్య రహిత జిల్లా లక్ష్యంగా నిర్వహించిన అవగాహన ర్యాలీను మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి అంకిత్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూమాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగ్య స్వాములు కావాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా కఠినమైన చర్యలు తీసుకుంటుందన్నారు.మాదక ద్రవ్యాలను తీసుకోక ముందే వాటిని నివారించాలనే స్లోగన్ తో ముందుకెళుతున్నామని, మత్తు వల్ల కలిగే అనర్థాల గురించి చిన్నతనంలోనే పాఠశాలలో విద్యార్థులకు అవగా హన కల్పించాలన్నారు. పాఠశాలల్లో, కాలేజీలలో, యూనివర్సిటీలలో డ్రగ్స్ నివారణ కమిటీలు వేయాలన్నారు . యువత ఒత్తిడిని అధిగమించడానికి యోగ, శారీరక శ్రమ చేయాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుకు





కష్టపడి చదివిస్తున్నారని వారి ఆశయాలను నేరవేర్చాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ౽ మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలసికట్టుగా ముందడుగు వేసి వరంగల్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని అన్నారు. సమాజంపై మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఇతర అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణ, నిబద్ధత పట్టుదలతో జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవచ్చునని తెలిపారు . సమాజంలో ఏ ఒక్క రు డ్రగ్స్ కు బానిస కాకుండా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఈ ఉద్యమంలో యువత సైనికుల్లా ముందుకెళ్లాలని, అధికారులు భాగ స్వామ్యులై ఉన్నామని కలెక్టర్ తెలిపారు.డిసిపి అంకిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని, డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు నాశనమవు తుందని, అందువల్ల అందరూ బాధ్యతతో ముందుకు వచ్చి ప్రాణాంతకంగా పరిణమించే మాదకద్రవ్యాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని కోరారు.అనంతరం మాదక ద్రవ్యాల నివారణకు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ జన్ను శిభారాణి, ట్రైనీ కలెక్టర్లు జయసింహ, హరిప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జెడ్పి సిఈఓ రామిరెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, డీఈఓ జ్ఞానేశ్వర్, అధికారులు, సిడిపిఓలు, పోలీస్ అధికారులు, మెప్మా సిబ్బంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనాలు తనిఖీ



వెంకటాపురంనూగూరు జూన్ 26 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలలో 108 వాహనం హైదరాబాదు నుండి వచ్చిన ఆడిటింగ్ డిపార్ట్మెంట్ కిషోర్ వాహనం తనిఖీ చేయడం జరిగింది వెహికల్ లో ఉండవలసిన మెడిసిన్సు ప్లస్ రికారడ్స్ మెడికల్ ఇండెంట్ స్టాక్ క్షుణ్ణంగా పరిశీలించి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈఎంటి రాజ్యలక్ష్మి పైలెట్ రాధాస్వామి 108 వెంకటాపురం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### కాంగ్రెస్ సంస్థాగత సమావేశాన్ని

## విజయవంతం చేయండి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య



మల్హర్, జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య : ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదే శాల మేరకు నేడు శుక్రవారం మం డల కేంద్రమైన తాడిచర్ల లో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమీక్షా సమావే శాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య గురువారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు, తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, భూపాలపల్లి జిల్లా అబ్జర్వర్ లింగరాజు హజరు కానున్నారన్నారని తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు హజరై జయప్రదం చేయాలని కోరారు.

### కామ్రేడ్ గాజర్ల రవికి ఘన నివాళులర్పించిన నేతలు




టేకుమట్ల జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య : మారేడుమిల్లి ఎన్కౌంటర్ మృతుడు కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ చిత్రపటానికి గురువారం భూపాలపల్లి గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా గాజర్ల రవి భారీ చిత్రపటాన్ని ఆయన సోదరులైన గాజర్ల అశోక్, సమ్మయ్య లకు అందించి ఆవిష్కరించారు. అనంతరం చిత్రపటాన్ని అక్కడే ఏర్పాటు చేసి పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. జోహార్ కామ్రేడ్ రవన్న అంటూ నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు . మృతుని కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. పరామర్శించిన వారిలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, కంకటి రాజవీరు గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రావుల విష్ణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంజాల రవీందర్ గౌడ్, బాలగోని రమేష్ గౌడ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

### మాదకద్రవ్యాల నియంత్రణ పై వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించిన మంత్రి సీతక్క




తాడ్వాయి జూన్ 26మేజర్ న్యూస్ సూర్య : తాడ్వాయి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఇందిరానగర్ పాఠశాలలో విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో (గంజా యి )మాదకద్రవ్యాల నియంత్రణ అనే అంశం పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఇందులో అత్యంత ప్రతిభ కనబరిచిన ఆ పాఠశాల విద్యార్థిని గూల్ల ప్రాణహిత కు ములుగు లో జరిగిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో మంత్రి సీతక్క చేతులమీదుగా గోల్ మెడల్, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఆమె వెంట స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తదితరులున్నారు.



### ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

### కొనుగోలు రసీదు తప్పకుండా ఇవ్వాలి

### వ్యవసాయ సహాయ సంచాలకులు కే శ్రీపాల్

మల్హర్, జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య : విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయ సహాయ సంచాలకులు కే శ్రీపాల్ అన్నారు. గురువారం మండలంలోని కొయ్యూరు రైతు వేదికలో విత్తనాల, ఎరువులు పురుగుమందుల డీలర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని తెలిపారు.రైతులకు ఈ-పాస్ ద్వారానే ఎరువులను విక్రయిం చాలని డీలర్లకు సూచించారు. విత్తనాలు మరియు ఎరువులను ఎమ్మా ర్పికే అమ్మాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామనిఅన్నారు. రైతులకు రసీదు లేకుండా విక్ర యాలు చేపట్టవద్దని చెప్పారు. సీడ్ , ఫర్టిలైజర్ మరియు పెస్టిసైడ్స్ డీలర్లకు సూచించారు. ప్రతి డీలర్ రైతులకు ఆధార్కార్డు ఆధారిత వేలి ముద్ర ద్వారా ఈ-పోస్ మెషిన్ తో మాత్రమే ఎరువులను విక్రయించాలన్నారు.అవసరమైన ఎరువులను నిల్వ ఉంచుకోవలాన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని బి శ్రీజ,వ్యవసాయ విస్తరణ అధికారులు పృథ్వీరాజ్, శిరీష, అనుష. మండల ఎరువుల, ఫెర్టిలైజర్స్ డీలర్లు పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యం వద్దు



### జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### నాలుగు కోడ్ లు వద్దు, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలి

### కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేయాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య

### ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 26 మేజర్ న్యూస్: సింగరేణిలో రాజకీయ జోక్యం ఉండదనిజూలై 9న జరిగే దేశవ్యాప్త ఒక్క రోజు టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పిలుపునిచ్చారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్ లో జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మె పై ఏఐటిసి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర, అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ.. బ్రిటిష్ కాలం నుండి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తుందని అన్నారు. ఈ నాలుగు కోడులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ జూలై 9న బి ఎం ఎస్ తప్ప అన్ని కార్మిక సంఘాలు ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. ఈ భూపాలపల్లి ప్రాంతంలో ఉన్న అన్ని గనులు, డిపార్ట్మెంటులలో సమ్మెకు మద్దతు తెలిపాలని, పెద్ద ఎత్తున కార్మికులంతా ఈ టోకెన్ సమ్మెలో పాల్గొని దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సింగరేణిలో 2009లో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం ఉన్న సమయంలో అగ్రిమెంట్ ప్రకారం మెడికల్ అన్ ఫీట్ అయిన కార్మికులకు సర్ఫేస్ లో సూటబుల్ జాబు ఇవ్వాలని తీర్మానించడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాలుగా టీబీజీకేఎస్ స్ట్రక్చర్ మీటింగులు నిర్వహించలేదని, ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలవడంతో అనేక సమస్యలను స్ట్రక్చర్ మీటింగ్ ల్లో యాజమాన్యానికి తెలపడం జరిగిందని, అన్ని అంగీకరించినప్పటికీ ఇంకా సర్క్యులర్ జారి కాలేదని వెంటనే స్ట్రక్చర్ మీటింగ్ లో జరిగిన హామీలకు సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగి చనిపోతే కార్మికుని కుటుంబానికి కోటి రూపాయలు ఇవ్వాలని ఏఐటీయూసీగా డిమాండ్ చేయడం జరిగిందన్నారు. అందుకు అన్ని బ్యాంకులలో కోటి రూపాయల ఇన్సూరెన్స్ పాలసీని తీసుకొచ్చి కోటి రూపాయలు ఇచ్చే విధంగా యాజమాన్యం చేసిందన్నారు. అట్లాగే సహజంగా చనిపోతే కంపెనీ నుండి పది లక్షలు కార్మికుల నుండి పది లక్షలు మొత్తంగా సాధారణ మరణానికి కూడా 20 లక్షలు ఇచ్చే విధంగా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అట్లాగే లాభాల వాటా జూన్, జూలై వరకు ఇచ్చే ఆనవాయితీ ఉండేది దాన్ని బి ఆర్ ఎస్ ప్రభుత్వం దసరా అక్టోబర్ లో ఇవ్వడానికి నిర్ణయించిందని, జూన్ జూలైలో కార్మికులకు లాభాల వాటా ప్రకటన చేసి గతంలో 33 శాతం లాభాల వాటా ఇచ్చేదని ఈసారి 35 శాంతం ఇవ్వడం కోసం ఏఐటీయూసీ డిమాండ్ చేసిందన్నారు. కార్మికుల సొంతింటి కల పథకం అమలు చేయాలని రెండు గుంటల భూమితో పాటు లోన్ సౌకర్యం కల్పించాలని కోరడం జరిగిందన్నారు. కోల్ ఇండియా మాదిరిగానే పెరిక్స్ పై ఇన్ కమ్ టాక్స్ రద్దు చేయాలని కోరారు. గతం కంటే టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాజకీయ జోక్యం సింగరేణిలో ఎక్కువైందని, సింగరేణి అధికారుల స్వార్థం కోసం రాజకీయ జోక్యాన్ని ఎక్కువ చేస్తున్నారని అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కంటే ఎక్కువ రాజకీయ జోక్యం చేసుకుంటుందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే తరహాలో వ్యవహరిస్తే టిఆర్ఎస్ కు పట్టిన గతి పడుతుందని ఈ సందర్భంగా సీతారామయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ, డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు ఎల్లయ్య, వీరభద్రం, వైవి రావు, ముష్కి సమ్మయ్య, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, కాంట్రాక్టు కార్మికుల ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, మల్లికార్జున్, నాగేంద్రబాబు, సప్ప కృష్ణమూర్తి, రాజు, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



చిట్యాల, జూన్ 26 మేజర్ న్యూస్: మండలంలోని ఎల్లేటి రామయ్య పల్లి లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సకినాల కుమార స్వామి, ఎండీ హకీమ్ పాషా ల మృతదేహాలను మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం కోసం ఉండగా వారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన సాధ ఓదెలు మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన కట్కూరి మధునమ్మ, చింతలపల్లి గ్రామానికి చెందిన అల్లం అయిలయ్య లు ఇటీవల మృతి చెందగా గురువారం వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి ఓదార్చారు. అనంతరం తిరుమలా పురం గ్రామానికి చెందిన కంచర్ల పోషాలు బుధవారం మృతి చెందగా గురువారం జరిగిన ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్, మాజీ జెడ్పీటిసి గొర్రె సాగర్, నాయకులు పిట్ట సురేష్ బాబు, మడికొండ రవీందర్ రావు, కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఏరుకొండ రాజు, వలబోజుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### రైతులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధ్యం

### రైతును రాజు చేయాలనే సంకల్పంతో నే పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, జూన్ 26, మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సేంద్రియ , ప్రకృతి వ్యవసాయం పై రైతు అవగాహన సదస్సులో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ అధికారు లకు, రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు మారాలని అన్నారు. తరతరాలుగా వస్తున్న సంస్క ృతి వ్యవసాయం అని, దేశ వ్యవసాయ రంగం ప్రపంచానికే అగ్రస్థానం అని అన్నారు. ప్రపంచ మార్కెట్లో పోటీపడి రైతులు పంటలు పండించినప్పుడే దేశం ఉన్నత స్థాయికి ఎదుగుతుందని తెలిపారు. రైతులు గౌరవంగా జీవించ గలుగుతారన్నారు. పిఎసిఎస్ లో వ్యాపార దృక్పథం పోయి రైతు శ్రేయస్సుకు పనిచేసినప్పుడే రైతులు అభివృద్ధికి కృషి చేసిన వారు అవుతారన్నారు. సేంద్రీయ పంట వ్యవసాయ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం





ప్రోత్సహిస్తుందని, మండలానికి 125 మంది రైతులు ఎంపిక చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం 34 శాతం రైతుల నుండే వస్తుందని, రైతుల ఆదాయం పెరిగితేనే రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగా అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. సమావేశంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిసలుగా మారొద్దు

### జిల్లా కలెక్టర్ డా. సత్య శారద
### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్, జూన్ 26, మేజర్ న్యూస్ సూర్య,యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ యువతకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ డివిజినల్ పోలీసుల ఆధ్వర్యంలో భీమారంలోని ఎస్. వీ. ఎస్ కళాశాలో ఏర్పాటు చేసిన కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముందుగా కాలేజీ ఆవరణలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను తరిమికొట్టాల్సిన భాధ్యత మనందరి పై ఉందన్నారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, డ్రగ్స్ కారణంగా యువత భవిష్యత్తు అంధకారంగా మారుతుందని పేర్కొన్నారు. యువత డ్రగ్స్ పై పోరాటం చేయాలన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన పోలీసులకు సమాచారం అందించాలని సిపి తెలిపారు. వరంగల్ కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలసికట్టుగా ముందడుగు వేసి వరంగల్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని అన్నారు. సమాజంపై మాదక ద్రవ్యాల





వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిడబ్ల్యూఎంసి కమిషనర్మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలన్నారు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారు.అనంతరం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకం సంఘటితం అవుతామని, సమాజం నుండి మాదక ద్రవ్యాలను తరిమి వేద్దామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలు నర్సింహా రావు, కాజీపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, శివకుమార్, రంజిత్ కుమార్, కేంద్ర సాహిత్య అవార్డు అంపశయ్య నవీన్, ఆచార్య రవికుమార్, అనిత, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.







## అంగరంగ వైభవంగా ప్రారంభమైన శాకంబరి నవరాత్ర మహోత్సవాలు

మొదటి పేజీ తరువాయి..



చైర్మన్ శ్రీ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ఎంతో వైభవంగా ప్రారంభించారు. ఆలయా నికి విచ్చేసిన కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి ఆలయ ఈ.ఓ శ్రీమతి శేషు భారతి, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు, ధర్మకర్తల మండలి చైర్మన్ డాక్టర్ శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగు ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం అర్చకులు సహస్ర కలశాభిషేక ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ సందర్భంగా గ్రహమఖం మూలమంత్ర హెూమం, శాంతి హెూమం నిర్వహించిన తదుపరి అమ్మవారికి దాదాపు 2 గంటల సేపు 1008 కలశాలతో అభిషేకం నిర్వహించారు. అభిషేకం జరుగుతున్నంతసేపు భక్తులు తన్మయత్వంతో ఒక దివ్యానుభూతిని పొందారు. భక్తులంతా సహస్ర కలశాభిషేక అనుభూతిని ఒకరితో మరియొకరు పంచుకున్నారు. అనంతరం అమ్మవారి షడ్బేరాలలో అమ్మవారి ఎదురుగా ఉన్న బేరాన్ని (మూర్తి) కాళీ మాతగా, మహామండపంలోని బేరాన్ని కామేశ్వరీమాతగా అలంకరించి పూజారాధనలు జరిపారు. రాత్రి 8-30ని నీరాజన మంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణతో కార్యక్రమాలు పూర్తి చేశారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు



# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
### అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 26, మేజర్ న్యూ సూర్య: మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన సమాజానికి కలిగే అనర్థాలను గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, పోలీస్, తదితర ప్రభుత్వ శాఖల తో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, ఎన్సిసి కేడేట్లతో నక్కలగుట్ట నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు చేపట్టిన ర్యాలీని హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ అదాలత్ సర్కిల్ మీదుగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దకు చేరగా ర్యాలీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గత 15 ఏళ్ల క్రితం మాదకద్రవ్యాల దుర్వినియోగం ఇంతగా లేదన్నారు. సమాజానికి మహమ్మారిలా మారిన మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా పాఠశాలల నుండే అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలని వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు చెబుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాల భారీన పడినట్లయితే మళ్లీ వెనక్కు రాలేరని పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకునే చర్యలతోనే మత్తు పదార్థాల నియంత్రణకు వీలు కలుగుతుందన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన సమాజాభివృద్ధికి ఉపయోగపడే ఒక డాక్టర్, ఇంజనీర్, క్రికెటర్, అధికారులను కోల్పోతామని, అందుకే యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులతో నిరంతరం వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని, వారి అలవాట్లను గమనించాలన్నారు. ప్రస్తుత సమాజంలో అందరూ బిజీగానే ఉంటున్నారని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ పిల్లలతో ప్రతిరోజు మాట్లాడుతూ వారికి ఉన్న ఇష్టాలను తెలుసుకోవాలని ఏం చేయాలనుకుంటున్నారనే విషయాలను తెలుసుకుని సకారాత్మక ఆలోచనా దృక్పథంతో ముందుకు తీసుకువెళ్లాలన్నారు. పిల్లలతో మాట్లాడటం ద్వారా ఇష్టాలు, లక్ష్యాలు తెలుస్తాయని , ఒకవేళ మంచికి భిన్నమైన ఆలోచనలు ఉన్నట్లయితే వాటిని ఆపే అవకాశం లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతోనే సమాజంలో మార్పు కు పునాది వేయగలుగు తామన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఒక్కసారి వాటికి అలవాటు పడితే మహమ్మారిలా మారుతుందన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలన్నారు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారు.మత్తు పదార్థాల జోలికి వెళ్ళమని, వాటికి దూరంగా ఉంటామని విద్యార్థులు, యువత చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.







## మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్న

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి**

**మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలి**

**కొత్త అభివృద్ధి పనులను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

పరకాల, జూన్ 26, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలో టియుఎఫ్ఐడిసి నిధులతో జరుగుతున్న పనులను అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. అనంతరం సీఎంఎస్ గోదాం కాలనీ, యూనియన్ బ్యాంక్ , బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. డిపిఆర్ కి అనుగుణంగా పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరకాల మున్సిపాలిటీని సుందరీకరణ చేసి అభివృద్ధిలో ముందు ఉంచాలని,మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాలన్నారు.మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు, కొత్త అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద



ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. ఆయన వెంట అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## మాదకద్రవ్యాలు సేవించడం హానికరం, నేరం

**ప్రధాన న్యాయమూర్తి పట్టాభిరామారావు**

**యూనివర్సిటీలో అవగాహన సదస్సు**




వరంగల్ లీగల్: జూన్ 26: మేజర్ న్యూస్ (సూర్య) మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు సేవించడం హానికరమే కాకుండా నేరమని హనుమ కొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవా సంస్థ చైర్మన్ డాక్టర కె. పట్టాభిరామారావు అన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్ లో విద్యార్థులకు అవగాహన సదస్సు ,ర్యాలీ ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి కె పట్టాభి రామారావు మాట్లాడుతూ నేటి సమాజంలోని యువత మత్తుపదార్థాలను సేవించడం వలన వారి జీవితాలు, వాళ్ళ కన్నవారి కలలు కల్లలు అవుతున్నాయని, జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు సేవించడం సరదాగా మొదలు మొదలై వ్యసనంగా మారుతుందని అన్నారు.మీ పరిసరాల్లో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు ఎవరైనా సేవిస్తున్నట్టు మీరు గమనిస్తే తెలపాలని, దానివల్ల ఆదిలోనే తుంచవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా న్యాయమూర్తులు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ రాంచంద్రం, ఎన్సిసి కో-ఆర్డినేటర్,యూనివర్సిటీ ఈసీ సభ్యురాలు కే. అనిత రెడ్డి, పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన

### ఎస్ఐ మాలోత్ సురేష్

నర్సింహులపేట జూన్ 26 సూర్యా మేజర్ న్యూస్. మారకద్రవ్యాల పై విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి ఎస్ఐ మాలోత్ సురేష్. గురువారం మండలంలోని మోడల్ స్కూల్ లో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అదేశాల మేరకు విద్యార్థులకు అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ఐ సురేష్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. అంతేకాకుండా డ్రాయింగ్ కాంపిటీషన్లో విజయతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదక దవ్యాలకు అలవాటు పడి ఆరోగ్యంతో పాటు జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడినవారు విచక్షణ కోల్పోయి ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితుల్లో అఘైత్యాలకు పాల్పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,



పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా

# ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం

**పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా**

**పని చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం**

**గత టీఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పలగా మార్చారు**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే రేవూరి**



పరకాల, జూన్ 26, మేజర్ న్యూస్ సూర్య: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, అలాగే పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక పంపిణీ చేస్తామని, 450రూ టన్ను కంకర అందజేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలన ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్,ఏక కాలంలో రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు , ఇందిరమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు,2





## చత్రపతి సాహు మహారాజ్ ఆశయాలను కొనసాగించాలి

**జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్**



వర్ధన్నపేట జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య:రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహు మహారాజ్ ఆశయాలను కొనసాగించాలని జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాన్న నరసయ్య లు అన్నారు. గురువారం వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో చత్రపతి సాహూ మహారాజు గారి 151 జయంతి కార్యక్రమాన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అంటారా అనితనాన్ని విముక్తి చేయడం కోసం భారతదేశంలోనే మొదటగా రిజర్వేషన్లు స్థాపించి తన రాజ్యంలో కులాలకు మతాలకు అతీతంగా రిజర్వేషన్ కల్పించిన గొప్ప నాయకుడు రిజర్వేషన్ పితామహుడు సాహు మహారాజని అన్నారు. ఆయన ప్రజాస్వామ్యవాది సంఘసంస్కర్త , ప్రగతిశీల విధానాలను అమలు చేసిన విప్లవకారుడు సాహు మారాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చిన్నపెల్లి కృష్ణ, ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ జంగిల్ భాస్కర్ కుమారస్వామి, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పి సూర్యనారాయణ కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కాటారం, జూన్ 26, మేజర్ సూర్య న్యూస్: నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ సూర్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు తెప్పల దేవేందర్ రెడ్డి, తెప్పల ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో డిఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల సమస్యలు, మండలంలో జరిగిన ప్రమాదాల గురించి డిఎస్పి దృష్టికి తీసుకెళ్లారు.. ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐలినేని నవీన్ రావు, కుంభం రమేష్ రెడ్డి, దెబ్బేట రాజేష్, ఆకు దారి ప్రభాకర్, తెప్పల నరేష్ రెడ్డి, మొగిలి రాజ్ కుమార్ యాదవ్, ఎనగంటి తిరుపతిరెడ్డి, కోడిపెల్లి రాము, పొనగంటి రవితేజ, జంజర్ల రంజిత్, సాగర్, రైతు మల్లన్న, తోటపల్లి సంపత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు జీవితాలను నాశనం చేస్తాయి




## ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబా

వరంగల్ లీగల్: జూన్ 26: మేజర్ న్యూస్ (సూర్య) మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు,వాడకం వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేస్తాయని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవ సంస్థ చైర్మన్ నిర్మల గీతాంబా అన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల, మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్ అధ్యక్షతన మామునూరు జవహర్ నవోదయ పాఠశాలలో అవగాహన సదస్సు,ర్యాలీని గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి. నిర్మలా గీతాంబ హాజరై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడితే సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని తెలిపారు. అందుకే దేశభవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం సమాజానికి చాలా నష్టంకలిగిస్తుందని, మత్తు పదార్థాలు రకరకాల రూపంలో ఉంటాయని, వీటి వినియోగం సరదాగా మొదలయ్యి, క్రమంగా వ్యసనంలా మారి, చివరకు జీవితాలను నాశనం చేస్తుందన్నారు. మద్యం, డ్రగ్స్ మత్తులో తీవ్రమైన నేరాలకు పాల్పడతారని, మత్తుపదార్థాలు లేనిదే దిన చర్యలు కూడా చేయలేని స్థితికి దిగజారుతారన్నారు. మత్తు పదార్థాలు సేవించడం హానికరం, చట్టరీత్యా నేరమని తెలిపారు.అనంతరం ఏ.సీ.పీ. వెంకటేష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడదన్నారు. డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజా యి, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకుంటోందని, దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారన్నారు. సహనం కోల్పోయి ఇతరులపై దాడులు,



హత్యలు,దొంగతనాల లాంటి తీవ్రమైన నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను కోరారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్, డిప్యూటీ లీగల్ కౌన్సిల్ పి.శ్రీనివాసరావు, వరంగల్ జిల్లా న్యాయవాద సంఘం అధ్యక్షులు వలస సుధీర్ నవోదయ కళాశాల ప్రిన్సిపల్ బి. పూర్ణిమ, కృష్ణవేణి హై స్కూల్, సిల్వర్ క్రౌన్ హై స్కూల్, పారమౌంట్ స్కూల్,మామునూర్ జడ్.పి.హెచ్.ఎస్ సిబ్బంది, మామునూరు బెటాలియన్ స్కూల్ తదితర పాఠశాలల నుండి దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడ పాఠశాలలకు గర్మిళ్లపల్లి పిఎస్ విద్యార్థులు ఎంపిక

### టేకుమట్ల ఎంఈఓ సుధాకర్



టేకుమట్ల జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య :తెలంగాణలోని క్రీడా పాఠశాలలో జరుగుతున్న ఎంపిక ప్రక్రియలో భాగంగా నిన్న (బుధవారం) భూపాలపల్లి జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో గర్మిళ్ళపల్లి ప్రాథమిక పాఠశాల నుండి నాలుగవ తరగతి నుండి , వంగల రితిక, కాసాని కృతిక ,నల్లగాసె కావ్య శ్రీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది టేకుమట్ల ఎంఈఓ చిదిరాల సుధాకర్ తెలిపారు . వారిని టేకుమట్ల మండల విద్యాశాఖ అధికారి చిదిరాళ సుధాకర్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొట్టే ప్రసాద్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంపల స్వామి , గర్మిళ్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రు, పి ఈ టి పృథ్వి సిఆర్పి నాగరాజు , ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## నూతనంగా ఎన్నికైన ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిని సన్మానించిన: మాజీ ఎంపీపీ సమ్మయ్య



కాటారం, జూన్ 26, మేజర్ సూర్య న్యూస్: కాటారం సబ్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన పెండ్యాల రంజిత్ కుమార్ (వి6)ను కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర అభివృద్ధిలో మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తుందని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియపరచుటలో మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు భూపెల్లి రాజు, ఆదర్శనగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్, బీరెల్లి మహేష్, వస్తాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత పాత్ర కీలకం

## వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు

వర్ధన్నపేట జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య: మాదకద్రవ్యాలను నిర్మూలించి దేశ ప్రగతిని ముందుకు నడిపించడంలో యువత పాత్ర కీలకమైనదని వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పోలీస్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలనిర్మూలించాలని ప్రతిజ్ఞ







చేయించారు. అనంతరం సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యలు వాడటం వలన అనేక ఆరోగ్య సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలు చవిచూడాల్సి వస్తుంది అన్నారు. యువత మత్తు పదార్థాల నిర్మూలనలో కీలక పాత్ర పోషించి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చూసుకోవాలని సూచించారు. తాము ఎంచుకున్న గమ్యాన్ని చేరుకునే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోనీ అందుకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను కష్టపడి చదివిస్తున్నారని వారి కలలను సాకారం చేసే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యం మేరకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలి



## జిల్లాలో 26,454 మంది రైతుల ఖాతాల్లో రూ.219 కోట్ల రుణమాఫీ నిధులు జమ

### - జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్

ములుగు రూరల్, జూన్ 26 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లాలోని 26,454మంది రైతుల ఖాతాల్లో రూ.219కోట్ల రుణమాఫీ నిధులు జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం నిర్ణయం మేరకు రైతుల సంక్షేమం కోసం చేపట్టిన రుణమాఫీ నిధులను వారి ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలోని ఏటూరునాగారం మండలంలో 2,044 మంది రైతులకు రూ.18.92కోట్లు, గోవిందరావుపేటలో 2,185మంది రైతులకు రూ.16.62కోట్లు, కన్నాయిగూడెంలో 1,625 మంది రైతులకు రూ.11.08కోట్లు, మంగపేటలో 3,975 మంది రైతులకు రూ.36.33కోట్లు, తాడ్వాయిలో 1,797 మంది రైతులకు రూ.13.78కోట్లు, వెంకటాపురంలో 2,305 మంది రైతులకు రూ.15.51కోట్లు, వాజేడులో 2,286మంది రైతులకు రూ.20.96కోట్లు, ములుగు మండలంలో 6,187మంది రైతులకు రూ.53.71కోట్లు, వెంకటాపూర్ మండలంలో 4,050 మంది రైతులకు రూ.32.06కోట్లు, రుణమాఫీ నిధులు రైతుల ఖాతాలలో జమ అయినట్లు డీఏవో తెలిపారు. అందుకు సంబంధించిన వివరాల జాబితాను గ్రామపంచాయతీల వద్ద ప్రచురించినట్లు పేర్కొన్నారు.



### కొత్తపల్లి గోరి, చల్లగరిగే తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలపై రైతులు ఫిర్యాదు చేస్తున్నారు

### వారి పనితీరు మార్చుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 26 మేజర్ న్యూస్: సెక్టార్ల ప్రాతిపదిక ననిర్దేశించిన లక్ష్యం మేరకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీ డిసిసి జిల్లా స్థాయి రివ్యూ కమిటీ డి ఎల్ ఆర్ సి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలోని బ్యాంకులు రుణాలు లావాదేవీలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, వార్షిక క్రెడిట్ ప్లాన్ 2024-25 ప్రకారం మార్చి 31 నాటికి బ్యాంకుల ప్రగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తం రుణాలు లక్ష్యాన్ని రూ.2565.06 కోట్లుగా నిర్ణయించగా, రూ.1923.32 కోట్లు సాధించడం ద్వారా 74.98 శాతం పురోగతి సాధించారని వివరించారు.వ్యవసాయ రంగంలో రూ.2055 .42 కోట్ల లక్ష్యంతో పోలిస్తే రూ.1219.48 కోట్లు మంజూరు చేసి 59.33 శాతం పురోగతి సాధించారని తెలిపారు. షార్ట్ టర్మ్ క్రాప్ రుణాలు 1344.57





కోట్లు కాగా 660.10 కోట్లు లక్ష్యం సాధించారని తెలిపారు.ఎం ఎస్ ఎం ఈ రంగంలో 96.73 కోట్లు రుణాలు మంజూరు లక్ష్యం కాగా 60.77 కోట్లు రుణాలు ఇచ్చారని, విద్యా రుణాలు 18.01 కోట్లు లక్ష్యం కాగా 7.23 కోట్లు రుణాలు ఇచ్చారని అన్నారు.గృహ నిర్మాణ రుణాలు 52.76 కోట్లు లక్ష్యం కాగా 3.14 కోట్లు మాత్రమే ఇచ్చారని రుణాలు మంజూరు పురోగతితో వెనుకబాటులో ఉందని లక్ష్యం మేర రుణాలు మంజూరు చేయాలని సూచించారు.ఇతర ప్రాధాన్యతా రంగాలకు 12.37 కోట్లు రుణాలు 38.48 కోట్లు రుణాలు మంజూరు చేసారని, అలాగే ప్రాధాన్యత రంగాలకు కూడా నిర్దేశించిన లక్ష్యం మేర రుణాలు మంజూరు చేయాలని స్పష్టం చేశారు.నాన్ ప్రైయారిటీ రంగంలో రూ.330.77 కోట్ల లక్ష్యంతో పోలిస్తే రూ.594.22 కోట్లు మంజూరు చేయడం ద్వారా 179.65 శాతం పురోగతి సాధించారని అన్నారు. బ్యాంకర్లు వ్యవసాయ, విద్యా, గృహ రుణాలు. మంజూరు చేయాలని, గ్రామీణాభివృద్ధికి మరింత కృషి చేయాలని, ముఖ్యంగా హౌసింగ్ లోన్ లు, విద్యా ఫలోన్ లలో పురోగతి పెంచాలని సూచించారు. రైతులకు, చిన్న, మధ్య తరహా వ్యాపారాల వారికి అవసరమైన క్రెడిట్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని బ్యాంకర్లను ఆదేశించారు. అనంతరం 2025-26 జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2920.33 కోట్లను ఆమోదించి, వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఎల్డీఎం తిరుపతి, ఆర్బీఐ ఎల్డిఓ సాయి తేజారెడ్డి, నాబార్డు డిడిఎం చంద్ర శేఖర్, ఎస్బిఐ ఆర్ఎం సుబ్బారావు, టిజిబి ఆర్ ఎం ప్రభుదాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భయం నీడన భక్తులు

### రోడ్లపైనే పశువుల తిష్ట

### రహదారులే.. నివాసాలుగా విచ్చలవిడిగా సంచారం

### ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు

### పట్టించుకోని అధికారులు

కాళేశ్వరం జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య: చారిత్రక శైవ క్షేత్రం దక్షిణ కాశీ గా పేరుగాంచిన కాళేశ్వరంలో రహదారులపై పశువులు, గేదెలు





విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. అవి నోరులేని మూగజీవులు ఎక్కడున్నామో ఏం తింటున్నామో వాటికి తెలియదు. పట్టించుకోవాల్సిన యజమానులు పత్తా లేకుండా వాటిని రోడ్లపై వదిలేశారు. బాధ్యత తీసుకోవలసిన అధికారులు ముఖం చాటేశారు. నోరులేని ఆ మూగజీవాలతో వాహదారులు నిత్యం ఇబ్బంది పడుతున్నారు. ప్రమాదాలకు గురవుతున్నారు. కాళేశ్వరం గ్రామంలో ఆవులు ఆవు దూడలు ప్రధాన రహదారులు అంతర్గత రోడ్లలోనూ విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా రోడ్లనే నివాసాలుగా చేసుకొని జీవిస్తున్నాయి ఆవుల సంచారంతో అటుగా వెళ్లే వాహన చోదకులు పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. లారీలు బస్సుల తో ఆవులు కూడా ప్రమాదాల బారిన పడుతున్నాయి ఒక్కొ సారి వీటి సంచారంతో ప్రధాన కూడలిలో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు దేవాలయం ఆవరణలో



భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సాయంకాలం రాత్రివేళలో ఆవుల కోసం కోడెలు పరుగులు తీస్తుండడంతో భయానక వాతావరణం నెలకొంటుంది. ముఖ్యంగా దేవస్థానం ఆవరణంలో నిద్రించేవారు భక్తులు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారు అలాగే గ్రామ వాసులు వాహనదారులు ఆవుల పక్కన నిత్యం ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. కాళేశ్వరం గ్రామపంచాయతీ లో బంజరు దొడ్డి ఉన్నా వాటిని బంజరు దొడ్డిలో పెట్టకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బంజర దొడ్డిలో పెడితే పశువుల యజమానులలో మార్పు వచ్చి కొంతలో కొంత నియంత్రించవచ్చని గ్రామస్థులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు రోడ్లపై ఇష్టారాజ్యంగా సంచరిస్తున్న మూగజీవుల కట్టడికి కార్యచరణ చేయాలని అధికారులను గ్రామ వాసులు కోరుకుంటున్నారు₹ఆవులను ఆలయాలు, ట్రస్ట్ లకు చెందిన గోశాలలకు తరలిస్తాం .ఆవులు గేదెలు ప్రధాన రహదారులు అంతర్గత రోడ్ల పైన విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. పశువుల యజమానులు వాటిని ఇండ్లకు తీసుకెళ్ళి కట్టి వేసుకోవాలని లేదంటే వాటిని ఆలయాలు, ట్రస్ట్ ల కు చెందిన గోశాలలకు తరలిస్తామని తెలిపారు. ఎస్సై జి. తమాషా రెడ్డి .కాళేశ్వరం.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక.
## -తహశీల్దార్ నాగరాజు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 26.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక రవాణా చేసుకొనుటకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.కావున ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన వారికి చిన్న గూడూరు మండలం నుంచి ఇసుక తెచ్చుకొనుటకు అనుమతులు ఇవ్వబడును, కావున మండలంలోని కార్యదర్శులు అందరు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారుల యొక్క పేర్లతో, ఏఈ హౌసింగ్ యొక్క సంతకంతో, ట్రాక్టర్ నెంబర్లతో తాహశీల్దార్ బయ్యారం ఆఫీస్ కి లెటర్ ఇచ్చిన ఎడల,వారికి చిన్న గూడూరు మండలం నుంచి ఇసుక తోలుకొనుటకు కూపన్ల కొరకు తాహశీల్దార్ చిన్నగూడూరు వారికి లెటర్ ఇవ్వడం జరుగుతుందని కావున పంచాయతీ కార్యదర్శులు అందరూ లబ్ధిదారులకు తెలియజేసి ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొనుటకు అందరికీ అవగాహన కల్పించాలని, ట్రాక్టర్ కిరాయి,ఇసుక లోడింగ్ ఖర్చులు లబ్ధిదారుడే చెల్లించాలని వారు తెలిపారు.

## బయ్యారం మండలానికి గోదావరి జలాలను అందించాలి.
## -పంట కాలువలు శాశ్వత నిర్మాణం చేపట్టాలి.
## -వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో ధర్నా.




బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 26.బయ్యారం మండలానికి గోదావరి జలాలను అందించాలని,పంట కాలువలకు శాశ్వత నిర్మాణం చేపట్టాలని వామపక్ష పార్టీలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య మాట్లాడుతు 13వ శతాబ్దంలో కాకతీయులచే నిర్మించబడిన బయ్యారం పెద్ద చెరువు బయ్యారం గార్ల మండలాలలో ప్రత్యక్షంగా,పరోక్షంగా 25 వేల ఎకరాలను సాగు అందిస్తున్న బయ్యారం చెరువుపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.సీతారామ ప్రాజెక్టు ద్వారా మండలంలోని ఏజెన్సీ మైదానం గ్రామాలు అన్నిటికి సాగునీటి సౌకర్యం లభిస్తుంది బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా చేసి దీని నుండి తులారం ప్రాజెక్టుకు నిరంధించడం ద్వారా మైదాన గ్రామాలన్నిటికీ భూములు సస్యశ్యామలమవుతాయి.బయ్యారం చెరువు అలిగేరు నీటిని కూడా మున్నేరు ప్రాజెక్టు ద్వారా పాలేరు తీసుకుపోవడానికి 162 కోట్లు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనుమతులు మంజూరు చేసుకున్నారు.కానీ, సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు నియోజకవర్గానికి నీళ్లు ఇవ్వటానికి ప్రాజెక్ట్ కు ఫారెస్ట్ అధికారుల నుండి సమస్యలు ఉన్నాయని సాకులు చెబుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులకు మన చెరువు నీళ్లనైనా మున్నేరు నుండి నాలుగు కోట్లు ఖర్చుపెట్టి బయ్యారం గార్ల చెరువులకు ఇవ్వటానికి చేతులు రావటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే చెరువు కాలువల మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో భవిష్యత్తులో ఆందోళన తీవ్రతను చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు అంగిరేకుల నాగేశ్వరావు,రామగిరి బిక్షం,సారక శ్రీనివాస్, తుడుం విరభద్రం,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసముద్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల..



## 2025-26 విద్యా సంవత్సరానికి టి.జి పాలీసెట్ ద్వారా ప్రవేశాలు ప్రారంభం...
## కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్..

కేసముద్రం :జూన్ 26:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్యను మరింత విస్తృతంగా గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లే లక్ష్యంతో మహబూబా బాద్ జిల్లా, కేసముద్రం పట్టణంలో నూతనంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిందని కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు. గురువారం కళాశాల ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ మాట్లాడుతూ..ఈ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి టీజీ పాలీసెట్ ఆధారంగా ప్రవేశాలు ప్రారంభమ య్యాయని అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని తెలిపారు. ఈ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విత్ ఈవి టెక్నాలజీ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ నాలుగు కోర్సులు విద్యా ర్థులకు భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగ అవకాశాలు అందించే విధంగా రూపొంది ఉన్నాయని,ముఖ్యంగా ఈ వి టెక్నాలజీ లాంటి ఆధునిక రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణం గా తీర్చిదిద్దబడతారని తెలిపారు.

**అడ్మిషన్ కౌన్సెలింగ్ ముఖ్యమైన తేదీలు...**

మొదటి దశ:బేసిక్ సమాచారం, ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్: 24-06-2025 నుండి 28-06-2025సర్టిఫికెట్ వెరిఫికేషన్: 26-06-2025 నుండి 29-06-2025ఆప్షన్ ఎంపిక: 26-06-2025 నుండి 01-07-2025 ఫ్రీజింగ్ ఆఫ్ ఆప్షన్స్: 01-07-2025అంతిమ సీట్లు కేటాయింపు: 04-07-2025 లోగాఫీజు చెల్లింపు మరియు సెల్ఫ్ రిపోర్టింగ్: 04-07-2025 నుండి 06-07-2025తుదిదశ :స్లాట్ బుకింగ్, ఫీజు చెల్లింపు: 09-07-2025 నుండి 10-07-2025సర్టిఫికెట్ వెరిఫికేషన్: 11-07-2025 ఆప్షన్ ఎంపిక: 11-07-2025 నుండి 12-07-2025ఫ్రీజింగ్: 12-07-2025 సీట్లు కేటాయింపు: 15-07-2025 లోగాఫీజు చెల్లింపు, రిపోర్టింగ్: 15-07-2025 నుండి 16-07-2025కాలేజీలో రిపోర్టింగ్: 15-07-2025 నుండి 17-07-2025తొలి తరగతులు 18-07-2025 నుండి ప్రారంభమవుతాయని తెలిపారు.ఇంటర్నల్ స్లైడింగ్ అండ్ అండ్ స్పాట్ అడ్మిషన్లు:ఇంటర్నల్ స్లైడింగ్ (మరొక శాఖకు మారడానికి): 21-07-2025 నుండి 22-07-2025సీట్లు కేటాయింపు: 24-07-2025 లోగాసరికొత్త శాఖలో రిపోర్టింగ్: 24-07-2025స్పాట్ అడ్మిషన్ల మార్గదర్శకాలు విడుదల: 23-07-2025స్పాట్ అడ్మిషన్ల ముగింపు తేదీ: 30-07-2025 అని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు.సంబంధిత పూర్తి వివరాలు,సూచనలు, హెల్ప్‌లైన్ సెంటర్ లిస్ట్, కోర్సుల వివరాలు అధికారిక వెబ్‌సైట్ టీజీ పాలీసెట్ 2025 లో అందుబాటులో ఉన్నాయని ( https://tgpolycet.nic.in ) తెలిపారు. అభ్యర్థులుత్వరగా స్లాట్ బుక్ చేసుకొని, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే విద్యార్థులకు ఎక్కువ ఆప్షన్లు ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని,విద్యార్థులు, తల్లిదండ్రులు టీజీ పాలీసెట్ ప్రక్రియను ఉపయోగించుకోవాలని కేసముద్రం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి




జనగామ టౌన్ జూన్ 26(సూర్య):-అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కమిటీ సమావేశం జిల్లా స్థానిక ఐద్వా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశం జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి షబానా మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని అన్నారు గ్రామానికి 10 నుండి 20 ఇండ్లు సరిపోవడం లేదన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తామని అంటున్నారు దీనిపైన రీ సర్వే చేసి అర్హులను గుర్తించి పేదలకే ఇండ్లు ఇవ్వాలని అన్నారు .అనేక ఆంక్షలు పెడుతున్నారు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇండ్లు ఇవ్వాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన హామీలను ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకపోతే ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శిలు మోకు భవాని పందిళ్ళ కళ్యాణి జిల్లా కమిటీ సభ్యులు రాపర్తి రజిత ఎర్ర అనిత కస్తూరి కవిత నక్క పూలమ్మ తదితరుల పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్య పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి

### టి పి టి ఎఫ్ రాష్ట్రకార్యదర్శి సిద్ధోజు కవిత

### ప్రభుత్వ విద్యను విధ్వంసాలకువ్యతిరేకంగా నిర్వహించేధర్నాకుఅధిక సంఖ్యలో తరలిరావాలి....



నెల్లికుదురు జూన్ 26 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిర్వహించే ధర్నాకు అధిక సంఖ్యలో తరలి రావాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత అన్నారు. గురువారం మండలంలోని ఆలేరు గ్రామజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోతెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీఆధ్వర్యంలోకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసే విధానాలను మానుకోవాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులో జూన్ 27న జరిగే మహా ధర్నా కరపత్రాలనుటి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కవిత ఆవిష్కరించారు.అనంతరంరాష్ట్ర కార్యదర్శి కవితతో కలిసిటిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బాలాజీ రమేష్ మాట్లాడుతూప్రభుత్వ విద్యను ధ్వంసం చేసిప్రజలకు ప్రభుత్వ విద్యను దూరం చేసి, ప్రైవేటుకార్పొరేట్ విద్యనుప్రోత్సాహిస్తున్నాయని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయిస్తూ ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంచేస్తున్నారని అన్నారు.హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే విద్యా విధానాలను విధ్వంసమార్పులకు వ్యతిరేకంగాజరిగే మహాధర్నాలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోటి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్,మండల విద్యాశాఖ అధికారి ప్రధాన ఉపాధ్యాయులు రాందాస్,సైదులు పాష,బిక్షపతి,జయప్రకాష్, స్రవంతి,అనిత,తండాహరీష్,నరసయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలన్న హైకోర్టు కీలక తీర్పు పట్ల హర్షం.

### -బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 26.స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30 వ తేదీ లోపున నిర్వహించాలని,రాష్ట్ర ప్రభుత్వాన్ని,రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ హైకోర్టు కీలక తీర్పును ఇవ్వడం పట్ల బీజేపీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.సుమారు 18 మాసాల నుండి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించక పోవడంతో ఇటు కేంద్ర ప్రభుత్వ నిధులు సక్రమంగా రాక, గ్రామపంచాయతీ అభివృద్ధికీ రాష్ట్ర ప్రభుత్వ నిధులు సరిపోక,పాలక వర్గాలు లేక గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మౌలిక వసతులు కరువై,గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కోర్టు తీర్పు గౌరవించి త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బయ్యారం బీజేపీ పార్టీ తరపున తుమ్మల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవ ముగింపు కార్యక్రమం






### విజేతలకు బహుమతుల ప్రధానం

భూపాలపల్లి టౌన్ జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య:నాశముక్త భారత్ అభియాన్ జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం భాగంగా జూన్ 26, జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముగింపు సమావేశం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి హాజరై, యువతను మాదకద్రవ్యాల వ్యసనాల నుండి దూరంగా ఉంచే దిశగా చేపట్టిన చర్యలపై మాట్లాడారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా నాశముక్త భారత్ వారం నిర్వహించబడగా, ఇందులో విద్యాసంస్థల స్థాయిలోమొక్కలు నాటే కార్యక్రమం, వక్తృత్వ పోటీలు,అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు కార్యక్రమ ముగింపు సందర్భంగా ప్రథమ, ద్వితీయ బహుమతులను ముఖ్య అతిథులచే ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, సిడిపిఓ మహాదేవపూర్ రాధిక, సూపర్వైజర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# రీజినల్ జాయింట్ డైరెక్టర్ పాఠశాలల ఆకస్మిక తనిఖీ...







### ప్రతి విద్యార్థి ఆ తరగతి అభ్యసన సామర్థ్యాలు సాధించాలి....

### ఆరంభం నుండే పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవ్వాలి...

### ఆర్జెడి కే సత్యనారాయణ రెడ్డి

మహబూబాబాద్ జూన్ 26 మేజర్ న్యూస్ (సూర్య)ఆర్జెడి కే సత్యనారాయణ రెడ్డి జిల్లా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ను గురువారం సందర్శించి ఉపాధ్యాయుల హాజరు,విద్యార్థుల హాజరు నమోదు (ఎఫ్ ఆర్ ఎస్ ), ఐ ఎఫ్ పి వినియోగం, మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, యూనిఫామ్, ఉపాధ్యాయుల యూనిట్ ప్లాన్, ఇయర్ ప్లాన్ మొదలగు వాటిని పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు జనవరిలో ప్రారంభించే సన్నద్ధ కార్యక్రమం అకాడమిక్ ఇయర్ ముందు నుండే ప్రారంభించి విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లయితే అద్భుత ఫలితాలు సాధించవచ్చని ఉపాధ్యాయుల సమావేశంలో ఆర్జెడి సూచించారు. ఎంపియుపిఎస్ బ్రాహ్మణపల్లి పాఠశాలను సందర్శించి పాఠశాల వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని, విద్యార్థులు ఇటువంటి పాఠశాలలో విద్యనభ్యసించడానికి ఆసక్తి కనబరుస్తారని, ప్రధానోపాధ్యాయున్ని, ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల లో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి బేస్ లైన్ పరీక్షను విద్యార్థులు ఏ విధంగా రాస్తున్నారో పరిశీలించారు. అనంతరంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులకు వడ్డిస్తున్న వెజిటబుల్ బిర్యానీ,మిక్స్ వెజిటబుల్ కర్రీని లను పరిశీలించి మధ్యాహ్న భోజన సిబ్బందిని అభినందించారు. మోడల్ స్కూల్లో ప్రైవేటు విద్యార్థుల ద్వారా పెరిగిన ఎన్రోల్మెంట్ ని (జిల్లాలో మొత్తంగా 7813 నూతన విద్యార్థుల చేరిక) పదవ తరగతి విద్యార్థులు సాధించిన ఫలితాలను, ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ లు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## రిషిత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



జనగామ టౌన్.జూన్ 26 (సూర్య):– జనగామ పట్టణం కల్లెపు రిషిత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా లక్కీ ఈవెంట్స్ అండ్ క్యాటరింగ్స్ ప్రోపరేటర్ కల్లెపు ప్రవీణ్ గీత గ్రీన్ మార్కెట్ వద్దనున్న నిరుపేద కుటుంబాల చిన్న పిల్లలకు గుడిసేవాసుల వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు.
ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ కల్లెపు రిషిత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకల సందర్భంగా సందర్భం ఏదైనా కానీ భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా నిరాశ్రయులకు అనాధలకు అండగా మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ అండగా నిలబడుతున్న ప్రజలకు యువతకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు పండుగ నరేష్, నల్ల వినోద్, నరేష్, బాలస్వామి, రాజు ,గుణ, అయాన్ ,పాస్టర్ పాల్, తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆర్థిక చేయూత...

### రూ.5 వేల నగదు అందజేత..

### కృతజ్ఞతలు తెలిపిన ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు శివారపు శ్రీధర్,మృతుని కుటుంబ సభ్యులు..



కేసముద్రం, జూన్ 26:ఈ నెల 10వ తేదీన మృతి చెందిన తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు అనుబంధ హమాలీ కార్మికుడు ఆది యాకయ్య కుటుంబానికి గురువారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తమ యూనియన్ లో సభ్యుడిగా ఉన్న ఆది యాకయ్య కుటుంబం తరఫున మార్కెట్ పాలక మండలి,చైర్మన్ గంట సంజీవరెడ్డి కి,మార్కెట్ ప్రత్యేక శ్రేణి సెక్రటరీ అమరలింగేశ్వర రావు కు తమ యూనియన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు శివారపు శ్రీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి,మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, గండి శ్రీనివాస్, ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివారపు శ్రీధర్, తెలంగాణ హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మిట్ట గడుపుల వెంకన్న ,బండి రాజు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పేరు తో దందాలకు పాల్పడితే సహించేది లేదు...






## ఇందిరమ్మ ఇళ్ల లో అవినీతికి పాల్పడితే 8328473007 కు సమాచారం అందించండి...

### ఎమ్మెల్యే డా మురళీ నాయక్..

మహబూబాబాద్ జూన్ 26 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమం తో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పూర్తి భరోసా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. పేద ప్రజలకు ఆరోగ్య అవసరాల రిత్య ఆరోగ్యశ్రీ 10లక్షల వరకు పెంచిన గొప్ప కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని,తెలంగాణ రాష్ట్ర చరిత్రలో తొలిసారి కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసి, రాష్ట్ర రైతులకు పెద్ద ఊరటను అందించిన ఘనత ఇందిరమ్మ ప్రజాప్రభుత్వానిదే అన్నారు. దేశ చరిత్రలో ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. రైతుభరసా పథకాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందనీ తెలిపారు. ఎలాంటి పరిమితులు, షరతులు విధించకుండా వ్యవసాయ భూముల జాబితాలో ఉన్న మొత్తం విస్తీర్ణానికి పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించిందన్నారు.
ఎకరాకు ₹12,000 రైతు భరోసా, 1.49 కోట్ల ఎకరాలకు నిధుల విడుదల చేయడంతో రైతుల కళ్ళలో ఆనంధోత్సాహం కలుగుతుంది అని,రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చామని,రైతులకు ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,సబ్సిడీ గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో కేసముద్రం మున్సిపాలిటీ, మహబూబాబాద్ మున్సిపాలిటీలకు 150 కోట్ల రూపాయల తో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, శంకుస్థాపనలకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు హాజరుకానున్నారని ఈ కార్యక్రమానికి ప్రజలు, నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గాన్ని గతంలో కంటే మెరుగైన అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. తన మీద చేసే దుష్ప్రచారాలను నాయకులు,కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎవరికి ఏ సమస్య ఉన్న తన వద్దకు నేరుగా రాకున్నా, మీకు ఇబ్బందులు కలగొద్దనే ఉద్దేశంతో డయల్ యువర్ ఎమ్మెల్యే 8328473007 నెంబర్ పెట్టాన్నాన్నారు. మీరు ఫోన్ కాల్ చేసి మీ సమస్య తెలియజేస్తే త్వరితన సమస్య పూర్తి చేసే విధంగా కృషి చేస్తారన్నారు. దయచేసి ప్రతి ఒక్కరు ఈ యొక్క సేవలను సద్వినియోగపరుచుకోవలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖలీల్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మహబూబాబాద్ మండల అధ్యక్షులు మిటకంటి రాంరెడ్డి,మాజీ కౌన్సిలర్ పోతురాజు రాజు, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి,పట్టణ నాయకులు రామరాజు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగల జరుపుకోవాలి...



కేసముద్రం,జూన్ 26: కేసముద్రం మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మహబూబాద్ జిల్లా ఇంచార్జీ కోళ్ల శివ మాదిగ, కో ఇన్చార్జ్ అశోక్ మాదిగ మాట్లాడుతూ.. జూలై 7వ, తేదీన ఎమ్మార్పీస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా గద్దె నిర్మించి జెండా పండుగ చేయాలని, గ్రామాలలో పండుగ వాతావరణం తెచ్చేలా జరుపుకోవాలని, సీనియర్ నాయకులు, ప్రజా సంఘ నాయకులు, నూతన నాయకత్వంతో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ పండుగ జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలెపాక నాగరాజు మాదిగ, పోలేపాక శంకర్ మాదిగ, మంద సాయి బాబా,జల్లే యాకాంబ్రం మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ మాదిగ, జిల్లా కార్యదర్శి బిర్రు యుగంధర్ మాదిగ, ఎమ్మార్పీ సీనియర్ నాయకులు మిట్ట గడుపుల యాకయ్య మాదిగ ,గద్దల యాకస్వామి ,కోరుకొండ పల్లి గ్రామ అధ్యక్షులు కరుణాకర్, కేసముద్రం విలేజి ఉపాధ్యక్షులు పందుల శ్రీను మాదిగ, గాంధీపురం ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘాల బలోపేతంలో పతాధికారులు కీలకం

### -అడిషనల్ డిఆర్ డిఏ రేణుకా దేవి.



సంగెం, జూన్ 26 (మేజర్ న్యూస్ సూర్య )గ్రామ సంఘాల బలోపేతం కావాలంటే గ్రామ సంఘంలోని అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి పతాధికారుల పాత్ర చాలా కీలకమని అడిషనల్ డిఆర్ డిఏ రేణుకా దేవి అన్నారు. గురువారం రోజు సంగెం మండలంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన-గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శాంతి మండల సమైక్య కేంద్రంలో 49 గ్రామ సంఘాలలోని అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారులకు 3 రోజుల నుండి పలు అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించినారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తక నిర్వహణ విధిగా నిర్వహించాలని చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష యోజన,వ్యక్తిగత భీమా బ్యాంకు రుణాల వడ్డీ లేని రుణాలు,బ్యాంకు లింకేజీ,స్త్రీనిధి రుణాలపై, రుణాల చెల్లింపు సంఘ సభ్యులకు వివరించాలన్నారు. ప్రతి విషయం పైన ఇతరులపై ఆధారపడి మోసపోవద్దని, ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటే లావాదేవీల పైన అవగాహన వస్తుందని అన్నారు. ప్రతి గ్రామ సంఘంలో జరిగే లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించినప్పుడే గ్రామ సంఘాలలో ఉన్న సంఘాలకు నమ్మకం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం యం.దయకర్, ఏపీఎం దుంప్పెటి.కిషన్, యస్ ఆర్ పిలు కె.లక్ష్మి, హెచ్. ప్రమీల,సిసిలు సురేశ్,రాజయ్య,ఏలియ, కార్యాలయ అకౌంటెంట్ సుజాత,కృష్ణ,శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు సంరక్షణ అందరి బాధ్యత

### ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు



పాలకుర్తి జూన్ 26 మేజర్ న్యూస్ (సూర్య)మొక్కలను పెంచడంతో పాటు వారిని సంరక్షించవలసిన బాధ్యత అందరి పైన ఉందని ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు అన్నారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదా శాఖ కమిషనర్ ఆదేశాలతో వనమహోత్సవం కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఈవో, అర్చకులు సిబ్బంది తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఈవో మోహన్ బాబు మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షిస్తే మానవ మనుగడకు ఎంతో దోహదపడుతాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతగా భావించి విస్తృతంగా మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న,డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ కమిటీల ఏర్పాటు

**దండోరా ప్రతినిధుల పల్లెబాటతో**
**మాదిగ పల్లెలకు చాటింపు**
**గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ**
**సంఘాలకు నూతన కమిటీల ఏర్పాటు**
**ఎమ్మార్పీఎస్ జండా గద్దెల నిర్మాణం**
**ఆత్మకూరు మండల ఎమ్మార్పీఎస్**
**అధ్యక్షులు నద్దునూరి రఘు**



ఆత్మకూరు జూన్ 26, మేజర్ న్యూస్ (సూర్య):గురువారం ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆత్మకూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నద్దునూరి రఘు మాట్లాడుతూ దండోరా ప్రతినిధుల పల్లెబాటతో మాదిగ పల్లెలకు చాటింపు జరిగినదని గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాలకు నూతన కమిటీల ఏర్పాటు మరియు జెండా గద్దెల నిర్మాణం అవుతుందని నద్దునూరి రఘు అభివర్ణించారుజులై 07 ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవ వేడుకలకు సిద్ధపడుతున్న పల్లెలు అని తెలియజేశారు .నిన్నటి రోజు పెద్దాపూర్ గ్రామంలో నీ ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ హాజరై మాట్లాడినారు. అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ నూతన కమిటీ ఏర్పాటు చేసారు.గ్రామ అధ్యక్షులు గా ఎలుకటి అనిల్ మాదిగ ,ప్రధాన కార్యదర్శులు గా తుడుం రమేష్ మాదిగ, కొమ్ము ప్రవీణ్ మాదిగ ,ఉపాధ్యక్షులు గా ఎలుకటి రవి మాదిగ ,తుడుం స్వామి మాదిగ ,కార్యదర్శి : కొమ్ము కరుణాకర్ మాదిగ,సహాయ కార్యదర్శి : ఎలుకటి ప్రవీణ్ మాదిగ ,ప్రచార కార్యదర్శి : కొలగాని రవి మాదిగ,కోశాధికారి : మిట్టపల్లి రాజు మాదిగ ,గౌరవ సలహాదారు : కొమ్ము భద్రయ్య మాదిగ -కార్యవర్గ సభ్యులు :సిలువేరు గోపి మాదిగ ,ఎలుకటి రవి మాదిగ ,కుక్కమూడి కుమారస్వామి మాదిగ , మిట్టపల్లి సతీష్ మాదిగ , ఎలుకటి రాజు మాదిగ ,కోడెపాక బాబు మాదిగ ,కొంగరి రాజు మాదిగ ,కొమ్ముల సూరయ్య మాదిగ.సమావేశం అనంతరం వచ్చిన ముఖ్య అతిథులకు శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ సమావేశంలో .కొమ్ముల సురేష్ మాదిగ మండల కార్యదర్శి ,మిట్టపల్లి రాజు మాదిగ ,కొమ్ముల రవి మాదిగ ,కొమ్ముల బాబు మాదిగ , ఎలుకటి దిలీప్ మాదిగ ,కొమ్ముల కుమారస్వామి మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత మండలమే మన లక్ష్యం





**- విద్యార్థులతో భారీ ర్యాలీ ప్రదర్శన**
**- డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా పనిచేస్తామని**
**విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన సీఐ హరికృష్ణ**

కమలాపూర్ జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య :- మాదకద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని కమలాపూర్ పోలీస్ ఆధ్వర్యంలో ఎం జె పి పాఠశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారితో మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని డ్రగ్స్ అమ్మకం కానీ కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ హరికృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత పోలీస్ స్టేషన్ గా గుర్తింపు పొందడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. మత్తు పదార్థాలను ఈ సమాజం నుండి తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని మండలంలో ఎక్కడ అనుమానిత ప్రదేశాలు ఉన్న తమకు సమాచారం అందించాలని కోరారు. కమలాపూర్ మండలం విద్యకు నిలయంగా జిల్లాలో మంచి పేరు ఉందని అన్నారు. మండలంలోని యువకులు వారి జీవితాలకు వారే కథానాయకులుగా ఉండాలంటే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు వ్యసనానికి బానిసలై తల్లిదండ్రుల ఆశయాలను యువత ఆవిరి చేయొద్దని ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని పిల్లల బాగుకోసం కడుపు మాడ్చుకుని చదువులకు పంపుతున్నారని గుర్తు చేశారు. మండలంలో మత్తు పదార్థాలు వినియోగించిన, విక్రయించిన వెంటనే ప్రజలు కమలాపూర్ పోలీసులకు లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నంబర్ 1908 కి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలి... తహసీల్దార్ కార్యాలయం ఎదుట వంటవార్పుతో నిరసన...



కేసముద్రం,జూన్ 26: ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం తమకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన పలువురు బాధిత రైతులు గురువారం కేసముద్రం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట వంట వార్పుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు బాధిత రైతులు మాట్లాడుతూ... తమగోడును పట్టించుకునే నాథుడే కరువయ్యారని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తమకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, మిరియాల యాకుబ్ రెడ్డి,కొయ్యగూరి రాంరెడ్డి ,జాటోత్ వెంకన్న, బానోత్ భాష, గుగులోత్ లక్ పతి, బానోత్ శంకర్ , ధరంసోత్ శ్రీను ,దారావత్ వీరన్న, ధరావత్ మాత్ర, జాటోత్ రమేష్,గుగులోత్ శంకర్, ఇస్లావత్ సురేష్, గుగులోతు వెంకన్న, ధారావత్ బీమా, ధారావత్ దేవా ,ధారావత్ రమేష్, జాటోత్ సరిత, బానోతు రంగమ్మ, బానోత్ కమల, ధరావత్ కాంసల్య, ధరావత్ కమలమ్మ తో పాటు పలువురు బాధిత రైతులు పాల్గొన్నారు.

## గూడూరు మాజీ ఉపసర్పంచ్ వడ్లకొండ ఆండాలు ను పరామర్శించిన మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు



పాలకుర్తి జూన్ 26 మేజర్ న్యూస్ (సూర్య)ఇటీవలే ప్రమాదవశాత్తు వ్యవసాయ బావి వద్ద గాయపడిన పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ వడ్లకొండ ఆండాలు మరియు అతని కుమారుడు శ్రీకాంత్ ని హైదరాబాదులోని ఓ ప్రయివేట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని గురువారం హాస్పిటల్ కి వెళ్లి వారిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు.

## గంజాయి పట్టివేత ఐదుగురిపై కేసు నమోదు - దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు

దంతాలపల్లి జూన్ 26(సూర్య న్యూస్): మండలంలో శుక్రవారం కొంతమంది వ్యక్తుల వద్ద ఒక కేజీ 200 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు, త్వరలోరిమాండ్ కు తరలించనున్నట్లు తెలియజేశారు , యువత గంజాయి లాంటి మత్తు పదార్థాల బారినపడి జీవితాలు ఆగం చేసుకోవద్దని తెలియజేశారు గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు సేవించిన, విక్రయించే వారిపై కఠినమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని, యువత,అలాంటి వాటి బారిన పడి యువత మంచి భవిష్యత్తును ఆగం చేసుకోవద్దని తెలియజేశారు,

# డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన..





### డ్రగ్స్ రహిత మండలమే మన లక్ష్యం కావాలి
### విద్యార్థులతో భారీ ర్యాలీ ప్రదర్శన
### డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా పనిచేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన సీఐ జానకిరామ్ రెడ్డి

పాలకుర్తి జూన్ 26 మేజర్ న్యూస్ (సూర్య)మాదకద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని పాలకుర్తి పోలీస్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారితో మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని డ్రగ్స్ అమ్మకం కానీ కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత పోలీస్ స్టేషన్ గా గుర్తింపు పొందడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. మత్తు పదార్థాలను ఈ సమాజం నుండి తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని మండలంలో ఎక్కడ అనుమానిత ప్రదేశాలు ఉన్న తమకు సమాచారం అందించాలని కోరారు. పాలకుర్తి మండలం విద్యకు నిలయంగా జిల్లాలో మంచి పేరు ఉందని అన్నారు. మండలంలోని యువకులు వారి జీవితాలకు వారే కథానాయకులుగా ఉండాలంటే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు వ్యసనానికి బానిసలై తల్లిదండ్రుల ఆశయాలను యువత ఆవిరి చేయొద్దని ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని పిల్లల బాగుకోసం కడుపు మాడ్చుకుని చదువులకు పంపుతున్నారని గుర్తు చేశారు. మండలంలో మత్తు పదార్థాలు వినియోగించిన, విక్రయించిన వెంటనే ప్రజలు పాలకుర్తి పోలీసులకు లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నంబర్ 1908 కి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు అమానుషం....



మహబూబాబాద్ జూన్ 26 మేజర్ న్యూస్ (సూర్య)జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద టీయూడబ్ల్యూజే హెచ్-143 ఆధ్వర్యంలో జర్నలిస్టులు గురువారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మద్దినేని గుటయ్య మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు అమానుషం అన్నారు. ప్రభుత్వం మీడియా వ్యవస్థను బలోపేతం చేయడానికి బదులుగా దాడులకు పాల్పడన్ని జర్నలిస్టులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న మీడియాను కట్టడి చేయడం సరికాదని ఆయన విమర్శించారు. ప్రభుత్వంలోకి రాక ముందు మీడియాను వాడుకున్న కాంగ్రెస్ నేడు అదే మీడియాను అనుగదొక్కే ప్రయత్నం చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హనుమండ్ల రామకృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కట్ల రాజు, ఎండి గౌస్ పాషా, దేవేంద్ర చారి, కటుకూరి ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు రాసూరి లక్ష్మయ్య,అమ్మటీ వెంకన్న, కోశాధికారి తప్పెట్ల రాజు, సుబ్రమన్యం, అంబాల కుమార్,తప్పెట్ల శ్రీనివాస్, మహేష్, యాకన్న, కిషన్ నాయక్, మల్లయ్య గౌడ్, భీమా నాయక్, బొడ్డుపల్లి ఉపేందర్,శివ, వర్మ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




పాలకుర్తి జూన్ 26 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, తొర్రురు, పెద్దవంగర, రాయపర్తి, మండలాలకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులతో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల్లో వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సమస్యలు, హామీ ధరల అమలు, విత్తనాలు, ఎరువుల సరఫరా వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. అధికారులను వారు అడిగి తెలుసుకున్న అంశాలు, మండలాల వారీగా రైతుల నమోదు వివరాలు, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు విత్తనాల అందుబాటుపై సమాచారం, అవసరమైన ఎరువుల నిల్వల పరిస్థితి, పంటల ఆధారంగా పరిస్థితి, రైతు మద్దతు ధరల అమలు, గత సీజన్‌లో ఎదురైన సంక్షోభాలు, పరిష్కార చర్యలు, రైతుబంధు, రైతుభీమా వంటి పథకాల అమలులో ఉన్న లోపాలు గురించి ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ ఆధారిత మండలాలే. ఇక్కడి రైతులు కాలానికి అనుగుణంగా సాగు పద్ధతులను అవలంబిస్తున్నారు. అందుకే వారికి కావాల్సిన వనరులు, సూచనలు, తగిన మద్దతు సరైన సమయంలో అందించాలి. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి గ్రామానికి, ప్రతి రైతుకు అందుబాటులో ఉండాలి. విత్తనాలు, ఎరువులు దొరకడం ఆలస్యం అయితే, సీజన్ పూర్తిగా దెబ్బతింటుంది. ఆ కారణంగా రైతు సంక్షోభానికి గురవుతారు. మీరు వ్యవహరిస్తున్న ప్రతి అంశంలో సమయపాలన చాలా ముఖ్యం. ప్రజాప్రతినిధిగా నేనూ ప్రతీ మండల పరిస్థితిని క్షుణ్ణంగా తెలుసుకుంటున్నాను. అధికారుల భాగస్వామ్యంతోనే రైతుల ఆకాంక్షలు నెరవేర్చగలమని ఆమె అన్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖాధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న పనులను వివరించారు. ఎమ్మెల్యే సూచనలను గమనిస్తూ, తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం




## పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి

పెద్దవంగర, జూన్ 26, (సూర్య న్యూస్)గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనమని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొరిపల్లి, గంట్లకుంట, పోచంపల్లి, పెద్దవంగర గ్రామాలలో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి వాడవాడల తిరుగుతూ ప్రతి సమస్యను సాదరంగా స్వాగతిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను పేద ప్రజలకు అందించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని, అందుకోసం అహర్నిశలు శ్రమిస్తూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. మీ గ్రామాల్లో ఉన్నటువంటి ప్రతి సమస్యను తీరుస్తామని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, మండల ఇంచార్జ్ విజయపాల్ రెడ్డి, నాయకులు తోటకూరి శ్రీనివాస్, సంకేపల్లి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## దర్తి ఆభ జన్ భాగీదారి అభియాన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ ఈసం నారాయణరావు.




కొత్తగూడ,జూన్,26 (మేజర్ న్యూస్ (సూర్య)కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టిన దర్తి ఆభ జన్ భాగీదారి అభియాన్ పథకాన్ని ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ ఈసం నారాయణరావు అన్నారు. నేడు మండల పరిధిలోని గోవిందాపురం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నివసించే గిరిజన కుటుంబాల సౌకర్యార్థం ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఎస్సిఆర్పి పూర్ణచందర్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయు డు విద్యార్థులకు స్టేషనరీ అందజేత




నడికుడ జూన్ 26 మేజర్ న్యూస్ సూర్యనడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నకంచ రాజ్ కుమార్ 2000 రూపాయలతో విద్యార్థులకు స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులకు తన సొంత డబ్బులతో కావలసిన వస్తువులను కొనిచ్చిన కంచ రాజు కుమార్ ను అభినందించారు. హనంకొండ జిల్లాలోని మండలం చర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కృషితో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరుగుతూ వస్తుంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజు కుమార్, మేకల సత్యపాల్, అంగన్వాడి టీచర్ బీముడి, లక్ష్మి ,నందిపాటి సంధ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన సామాజిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



దేవరప్పుల జూన్ 26 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులకు రాజకీయ, సామాజిక చైతన్యం కల్పించేందుకు సేవాలాల్ సేన ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దేవరుప్పుల మండలంలోని ధరావత్ తండాలో శిక్షణ తరగతులకు సంబంధించిన ప్రచార కరపత్రాన్ని జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు కునుసోత్ బిక్కు నాయక్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ధరావత్ స్వామి నాయక్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. శిక్షణ తరగతుల ప్రచార కార్యక్రమంలో రేషన్ డీలర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కూనసోత్ లక్ష్మణ్ నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ నెల 28, 29 తేదీలలో హైదరాబాద్ రామంతపూర్ ప్రగతి నగర్ డాన్ బాస్కో హాల్ లో నిర్వహించబోయే రెండు రోజుల రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు గిరిజనుల మధ్య సామాజిక, రాజకీయ అవగాహన పెంచేందుకు ఉపయోగపడతాయని, ఈ తరగతులలో సామాజిక రాజకీయ మేధావులు, సమాజ పరివర్తకులు ప్రత్యేకంగా మార్గనిర్దేశనం చేస్తారని, శిక్షణలో సేవాలాల్ సేన ఆవిర్భావ నేపథ్యం, సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ అవగాహన, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఓటు విలువపై చైతన్యం, బంజారాల సాంస్కృతిక జీవన శైలిపై లోతైన విశ్లేషణ, గిరిజనుల రాజకీయ చరిత్ర, సేవాలాల్ సేన ఉద్యమ లక్ష్యాలు, కార్యాచరణకు సంబంధించిన అంశాల పైన నిర్వహించబోతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి గిరిజన ప్రముఖులు, నాయకులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరుకానుండగా, జనగామ జిల్లా నుండి అన్ని తండాల గిరిజనులు పాల్గొని శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గేమా నాయక్, రామదాన్ అంబాజీ, వినోద్ పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సులో పాల్గొన్న జక్కుల




కాజీపేట జూన్ 26 మెజర్ న్యూస్ (సూర్య) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట మండలం సోమిడి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ని విద్యార్థులకు మత్తు పదార్థాలు, మారక ద్రవ్యాలు (డ్రగ్స్) నిర్మూలన పై ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ హాజరై మత్తు పానీయాలకు అలవాటయ్యే వయసులో ఉన్న విద్యార్థులకు వాటి అనర్థాల గురించి వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు అలవాటై విలువైన విద్యార్థి సమయాన్ని వృధా చేసుకోవద్దని, విద్యార్థి వయసులో లేని పోనీ అనారోగ్యాలకు గురై పాఠశాలలో ఉపాధ్యాయులను ఇంట్లో తల్లిదండ్రులను తలదించుకునే పరిస్థితులు తీసుకురావద్దని, విద్యతోపాటు వాలీబాల్ బ్యాట్మెంటన్ కబడ్డీ క్రీడలు ఎంచుకుని విద్యతో పాటు శరీరక దారికి కూడా దారుత్యాన్ని కూడా ఉంటుంది పెంపొందించుకుని మంచి పౌరులుగా ఎదగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెక్కలు రవీందర్ యాదవ్ అన్నారు. అవగాహన కార్యక్రమంలో కాజీపేట పోలీసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ ప్రారంభం.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 26.2025 -26 విద్యా సంవత్సరంలో బడి మానేసిన వారికి అదే విధంగా 10వ తరగతిలో డ్రాప్ అవుట్ అయినటువంటి విద్యార్థిని విద్యార్థులకు మరొక సువర్ణ అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది.ఇందులో భాగంగా ఎవరైతే బాడీ మానేసిన విద్యార్థిని విద్యార్థులు ఉన్నారో వారందరూ కూడా ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగించుకొని ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదివి ఉత్తీర్ణులు కావడానికి మంచి సువర్ణ అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. అసిస్టెంట్ కో ఆర్డినేటర్ కె.బిక్షం గౌడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయ్యారం వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పేపర్ ప్యాకెట్ ఇస్తే బదిలీ సర్టిఫికెట్ ఇస్తాం




## జెడ్ పి ఎచ్ ఎస్ లో 250 నుండి 350 రూపాయలు ఖర్చు చేసి టిసి తీసుకోవాలి?

ఆత్మకూరు జూన్ 26 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మండలానికి మూడు లేక నాలుగు జిల్లా పరిషత్ హై స్కూల్ లు ఉంటాయి .ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ లో టెన్త్ పాసైన విద్యార్థులకు టీసీ బదిలీ సర్టిఫికెట్ కావాలంటే 250 నుండి 350 రూపాయల విలువైన (ఏ ఫోర్ సైజ్ పేపర్ ప్యాకెట్) పేపర్ పాకెట్ కావాలి. టెన్త్ లో ప్రభుత్వం ఇచ్చిన టెక్స్ట్ బుక్ లూ తిరిగి అప్పజెప్పాలి . అవును అవునండి. మా తెలంగాణ లో అంతే. బదిలీ సర్టిఫికెట్ కావాలంటే ఫీజు కట్టాలి.గవర్నమెంట్ స్కూల్ లోకి పైసలు లేనివారే జాయిన్ అవుతారు. ఏదో వాడి అదృష్టం మంచిగుండి టెన్త్ పాస్ అయ్యాడు అనుకుందాం. ప్రైవేట్ స్కూల్ లాగా బదిలీ సర్టిఫికెట్ కు ఫీజు వసూలు చేయడం మాత్రం హేయమైన చర్య అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. డబ్బులు లేకనే ప్రభుత్వ స్కూల్లో ఉచిత విద్య నాణ్యమైన విద్య అని గొప్పలు చెప్పుకునే పాఠశాలలో చదువుకుందాం అంటే స్కూల్ మేనేజ్మెంట్ కు కనికరం లేకుండా పిల్లల దగ్గర డబ్బులు వసూలు చేసుకుంటుంటే ప్రభుత్వ బడులు సర్వ నాశనం అవుతున్నాయి అని విద్యార్థుల తల్లిదండ్రులు అనుకుంటున్నారు. ప్రభుత్వ బడులు విద్యార్థుల వలన నాశనం అవడం కాదు ఉపాధ్యాయుల వలన వారి వారి క్రూరమైన ఆలోచన వలన ప్రభుత్వ బడులు నాశనమవుతున్నాయి అని విద్యార్థుల తల్లిదండ్రులు ఒకరికొకరు చెప్పుకుంటున్నారు. పై అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు లంచాల మత్తులో ఉన్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి సంబంధిత అధికారులపై చర్య లు తీసుకొని విద్యార్థులకు టీసీలు ఇతర సర్టిఫికెట్లు ఇస్తారని విద్యార్థుల తల్లి తండ్రులు ఆశిస్తున్నారు.

# డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి





## - అవగాహన ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ
## -దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు

దంతాలపల్లి జూన్26 (సూర్య న్యూస్) మండల కేంద్రంలో డ్రగ్స్ నివారణ దినోత్సవంను పురస్కరించుకొని దంతాలపల్లి పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు అదేవిధంగా, డ్రగ్స్ బారిన పడితే జరిగే ప్రమాదాలపై పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు పాల్గొని మాట్లాడుతూ డ్రగ్స్ రైన్ కోకేన్ గంజాయి లాంటి మత్తు పదార్థాల బారినపడి జీవితాలను యువత పాడు చేసుకుంటున్నారని అన్నారు మత్తు మెదడు హృదయం అనేక రకాల అవయవాలు దెబ్బతిని కొద్ది జీవితకాలంలోనే అకాల మరణాలు పొందుతున్నారని యువత ఇలాంటి వాటి బారిన పడకుండా మంచి మార్గంలో చదువులను కొనసాగించి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని యువత అవగాహన కల్పించారు, డ్రగ్స్ వలన కలిగే ప్రమాదాలు కుటుంబ నేపద్య నష్టాలను వివరంగా తెలియజేశారు నేటి యువతే దేశ భవిష్యత్తుకు బాటలు వేసేవారని, అలాంటి యువతే చెడిపోతే దేశభవిష్యత్తు ఏమవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు,సురేష్ కానిస్టేబుల్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి,రాములు తదితరులు పాల్గొన్నారు

### కేంద్రం పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



పాలకుర్తి జూన్ 26 మేజర్ న్యూస్ (సూర్య) కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జనగామ, హనుమకొండ జిల్లాల అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ అధికారిని బానోతు రూపాదేవి గిరిజనులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దత్తి అభ భగీరది అభియాన్ పథకంలో భాగంగా గురువారం మండలంలోని మైలారంలో ఎంపీడీవో రాములు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూపాదేవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య, వైద్యం, విద్యుత్, ఉపాధి హామీ పథకం అమలు తదితర శాఖలు అమలు కోరుకున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రవీందర్, పంచాయతీ కార్యదర్శి యూసుఫ్ ఏఈఓతదితరులు పాల్గొన్నారు.

### రైతు భరోసా తో రైతుకు భరోసా

**- మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ నేతలు**

**- రైతు భరోసా వేయడంతో రైతుల కళ్ళలో వెలుగులు నిండాయి**

**- ప్రజా ప్రభుత్వం తో రైతులకు ఎప్పుడు అండగా ఉంటుంది -తౌటం రవీందర్**



కమలాపూర్ జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య :- రాష్ట్రవ్యాప్తంగా సకాలంలో రైతులకు పెట్టుబడి కోసం వారి ఖాతాల్లో రైతు భరోసా జమ చేసిన సందర్భంగా కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రైతుల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర నాయకులు తౌటం రవీందర్ మాట్లాడుతూ దేశంలో రైతుల కోసం ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఇప్పుడు రాష్ట్రం లో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ముందస్తుగానే రైతు భరోసా తో వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసి రైతుల ముఖాల్లో వెలుగులు నింపిందని కొనియాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసి చరిత్ర సృష్టించిందని అన్నారు. రైతుల పట్ల ప్రజా ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత ఏంటో నిరూపితమైందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు పేరుతో చెట్లకు పుట్టలకు భూస్వాములకు ప్రజల సొమ్మును కట్టబెడితే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం సాగు చేసే రైతు కంటతడి పెట్టొద్దు అని రైతు భరోసా తో రైతులకు భరోసా కల్పించడం జరిగిందన్నారు. యావత్ తెలంగాణ రైతాంగం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, తడక శ్రీకాంత్, వాసాల శ్రీనివాస్, పెరుమండ్ల పరశురాములు, మౌటం రమేష్, శ్రీకాంత్, శనిగరపు రమేష్, మాట్ల రాజేష్, పుల్ల శోభన్ బాబు, మాట్ల కుమార్, పుల్ల సుభాష్, శనిగరపు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి





**ఎంపీడీవో లక్ష్మీనారాయణకు వినతి పత్రాన్ని అందజేత**

**కాంగ్రెస్ కార్యకర్తలు పెత్తనం చెలాయిస్తూ అధికారులను పక్కదారి పట్టిస్తున్నారు**

**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు**

**ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలను రద్దు చేసి గ్రామసభల ద్వారా అర్హులను గుర్తించాలి**

**అధికారులు పారదర్శకంగా సర్వేలు చేపట్టలేదు**

**గూడు లేని నిరుపేదల పక్షాన బీఆర్ఎస్ నిలుస్తుంది**


**బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి**

**బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్**

దేవరుప్పుల జూన్ 26 మేజర్ న్యూస్ ( సూర్య):ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లను అర్హులకే కేటాయించాలని, ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి గ్రామసభలు నిర్వహించి అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గురువారం ఎంపీడీవో లక్ష్మీనారాయణకు వినతి పత్రాన్ని అందజేసిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అక్రమాలు చోటుచేసుకున్నాయని, అధికారులు పారదర్శకంగా సర్వే చేపట్టలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో కాంగ్రెస్ నాయకులు, బంధువులు, కార్యకర్తల పేర్లను నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్నో ఏళ్లుగా గూడులేక పేదలు ఇబ్బందులు పడుతుంటే ఇళ్లు ఉన్నవారికే ఇళ్లను కేటాయించడం సరైందికాదన్నారు. అనర్హుల పేర్లను జాబితాలో నుంచి వెంటనే తొలగించాలని లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెత్తనం చెలాయిస్తూ ప్రభుత్వ అధికారులను పక్కదారి పట్టిస్తున్నారని నిరుపేదలను ఇబ్బందులకు గురిచేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అధికార పార్టీ నాయకులు అధికారులను ఒత్తిడికి గురిచేస్తున్నారని నిరుపేదలను గుర్తించి వారికి ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. మండల వ్యాప్తంగా ఇండ్ల మంజూరు సమాచారాన్ని సేకరించి పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లోని సంబంధిత అధికారులను బాధ్యులను చేస్తూ గూడు లేని నిరుపేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని, ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలను రద్దు చేసేంతవరకు వివిధ రూపాలలో బీఆర్ఎస్ పార్టీ కార్యచరణ తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు బస్వ మల్లేశం వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ రామ్ సింగ్ నాయక్ ప్రధాన కార్యదర్శి చింత రవి మండలం ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు జోగు సోమనసయ్య ఆలకుంట్ల యాదగిరి జేరిపోతుల సాయిలు మాజీ సర్పంచులు గోపాల్ దాస్ మల్లేష్ శ్రీనివాస్ రెడ్డి రాజన్న నాయక్ నాయకులు అనంతోజు కృష్ణమూర్తి కారుపోతుల బిక్షపతి గండిపెల్లి యాకయ్య నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు మండల యూత్ అధ్యక్షులు బానోతు నవీన్ నాయక్ వంగ అర్జున్ గుండె రమేష్ పార్టీ ముఖ్య నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చదువు మరిచి చెడు వ్యసనాలకు బానిసవుతున్న యువత





**యువత చెడు అలవాట్లతో జీవితాలను నాశనం చేసుకుంటున్నారు**

**మద్యం తాగుతూ సిగరెట్టు కాల్చుతూ ప్రమాదకరంగా వాహనాలు నడుపుతూ మత్తుకు చిత్తవుతున్న యువత**

దేవరుప్పుల జూన్ 26 మేజర్ న్యూస్ (సూర్య):నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదం పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలకు చెప్పుండేవారు. కానీ ఇప్పుడు చదువు మరిచి చెడు వ్యసనాలకు బానిసవుతున్నారు. 16 సంవత్సరాలు నిండని విద్యార్థులే ఉండడం గమనార్హంగా మారింది. వీరిలో ఎక్కువగా 8, 9, 10వ తరగతులతో పాటు ఇంటర్ చదివే విద్యార్థులె మద్యం, ధూమపానానికి బానిసలవుతున్నారు. మైనర్ యువకులు ఉండడం దేవరుప్పుల మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దేవరుప్పుల మండలంలోని పలు పంచాయతీల్లో ప్రభుత్వ ప్రైమరీ స్కూళ్లు, అంగన్వాడి కేంద్రాలు, డబుల్ బెడ్రూం ఇండ్లు కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకుంటున్నారు. కొంత మంది యువత ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని కష్టపడుతుంటే, చాలా మంది యువత మాత్రం ఎటువంటి లక్ష్యం లేకుండా సెల్ ఫోన్లు, మద్యం, ధూమపానం మత్తుపదార్థాలను బానిసలుగా మారుతున్నారు. మరికొందరు సరదాల కోసం మందు తాగుతూ, సిగరెట్టు కాల్చుతూ, ప్రమాదకరంగా వాహనాలు నడుపుతూ విచ్చలవిడితనం ప్రదర్శిస్తున్నారు. వాటిని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తూ చట్ట వ్యతిరేక పనులకు పాల్పడుతున్నారు. తల్లిదండ్రుల పర్యవేక్షణ లేక, విద్య నేర్పే గురువుల భయం లేక యువత పక్కదారి పడుతున్నట్లు తెలుస్తోంది.

**తల్లిదండ్రుల పర్యవేక్షణ ఏమైంది..?**

నేటి తరం విద్యార్థులపై తల్లిదండ్రులు దృష్టి పెట్టకపోవడంతో సరదా కోసం చెడు వ్యసనాలకు బానిసవుతున్నారు. అంతే కాకుండా ఇప్పుడు ప్రతి ఒక్కరు స్మార్ట్ ఫోన్ వాడనిదే ఆ రోజు గడవట్లేదు. స్మార్ట్ ఫోన్, చెడు వ్యసనాలకు అలవాటుపడి తల్లిదండ్రుల పర్యవేక్షణ లేక యువత చేడుదారిలో వెళ్తున్నట్లు తెలుస్తోంది.

**చదువు మధ్యలోనే ఆపేసిన వారు ఎందరో..**

యువత రోజు రోజుకు చెడు అలవాట్లకు చాలా తొందరగా అలవాటు పడి ముఖ్యంగా మద్యపానం, ధూమపానానికి బానిసలవుతున్నారు. దేవరుప్పుల మండలంలో చాలామంది యువత ఇంటర్, డిగ్రీ డిస్కంటిన్యూ చేసి కూలి పనులకు వెళ్తున్నారు. అంతే కాకుండా మరిన్ని చెడు అలవాట్లతో తమ జీవితాలను చేతులారా పాడు చేసుకుంటున్నారు. చెడు అలవాట్ల వల్ల అదే యువత అనవసరమైన వాటికి బానిసలవుతున్నారు. వీరిలో చాలా మంది కాలేజీకి వెళ్లే విద్యార్థులు, యువత ఎక్కువగా ఉండటం విచారకరం.